శ్రీ

పాంచాలీపరిణయము.

ఇది

రాజవాహనవిజయమును రచియించి

"గీ, అల్లసానివాని యల్లికబిగిసొంపు
ముక్కుతిమ్మనార్యు ముద్దుఁబలుకుఁ
జాంపురంపు సుకవి పద్యంబుపొదువును
గాకమానిరాయ నీకె కలదు"

అని ప్రఖ్యాతి గాంచిన

కాకమాని - మూర్తికవిచేత

రచియింపఁబడినది.

రాజమహేంద్రవరము:
శ్రీ వివేకవర్ధనీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడినది.

1894

దీనివెల 6 అణాలు.

నాంధ్రదేశము బ్రయను పేళ్లను నగు
మహారాజశ్రీ వెంకటపతి రాయభద్రగా
న శ్రీకృష్ణదేవరాయులయాంధ్రభా
షానిలయమునకు భక్త్యర్థముగానిచ్చి
తేది - 30-10-1901
వెలగం - కృష్ణ - ?

క॥

పాంచాలీపరిణయము.

క॥

ప్రథమాశ్వాసము.

క॥
॥ శ్రీరంగేశుఁడు చంద్రపుష్కరిణికా భృంగీత సంగీత భం
వ॥ గీరమ్యశ్రుతికాత్మ నాభి భవభూగీతాశ్రయత్కర్ణుఁ డ
ర్ణోరాశిప్రతిమాన సహ్యగిరి సూనుక్రోడ దృక్కర్ణ శ
క॥ య్యారంగ స్ఫుటోపధానిత భుజుండర్పించు మాకిష్టముల్.
॥ తన కోదండము ద్రుంచెఁగా తనదొనల్ ధట్టించి కట్టించెఁగా
క॥ తనచేతన్ వరమందు వానిశిరముల్ దండించెఁగా యిష్టహీ
తనయేశుండన కారఘూర్తము గుణస్తోత్రంబు గావింప భ
క॥ ర్గుని నిర్మత్సరు భక్తవత్సలుని జేరోక్కఁజెల్లుఁగా యేరికిన్.
॥ బంగరుబొజ్జ పల్కుబడిపైదలి పచ్చనిమేను తమ్మిపూ
సీ॥ సింగపుఁబీఁట తెల్లగరి చిన్నిపటాణి కడానివన్నె ముం
గొంగుల తండ్రి పాటవెళుకుం దొలుకానుపు చాలుమోము శే
కుంగల వేల్పుమాకుఁ దనకుంగల యేండ్లొదవించుఁ గావుతన్.
॥ ఒండురదంబు పోవిటిచి యుక్కునఁ జక్కని మొక్కలీఁడనన్
రెండవకొమ్ము తొండమున నేర్పునమాటి మతంగశృంగ వే
దండములన్ గ్రహించి తనదాసుల కీఁబరికించి హస్తివ
ఉ॥ క్త్రుండయి మాయబోయదొరకుం గొడుకై తగువేల్పుఁ గొల్చెదన్.
॥ కాయలా యాచన్నదోయి జోడనిపాదములపై చెనా వీణ చెలియనిల్ప
నిరుగరంబుల మొక్కి యెత్తిమీటినమీఁదఁ జేవ్రేయసన్నుతుల్ చేసెననఁగ
పల్లకిపల్కుల్లసిల్ల నిర్వురమొక్కఁడైయున్న జోడెవ్వరన్నజాడ
మ॥ తాగాత్రలాలనా భోగంబుగావింపఁ దానమానంబుల తేనెగురియ
డొలునకు డొలుచెల్లు గాఁ జాలుకంపితమునఁ గంపితమయ్యె విధాతృశిరము
రాగమున రాగమబ్బెఁగా స్రష్టకనఁగ। వీణవాయించు కల్యాణి వాణిఁగొల్తు.
మాసఖులు వ్యాసనాకుజ। భాసశ్రీహర్ష బాణ భారవికాళి
శా। దాస భవభూతిమాఘ మ।హాసంస్కృతకవి కవిత్రయాంధ్రకవుల్.
॥ ప్రబలమతిన్ నుతింతుఁ బ్రతిభాకృతిభాషిత భారతీశులన్
గబళిత సర్వదర్శనులఁ గావ్యచమత్కృతి కాళిదాసులన్

నిబిడతపోవిలాసులఁ దృణీకృతవాసులఁ గాకమాని రా
మబుధనిధిన్ బ్రబోధసుధి మత్ప్రపితామహునిన్ బితామహున్.

క॥ కుకవి రచన కవితసకలము। సుకరంబనుచుం దను బుధులు శోధింపమిచే
ముకురము గన్నపుడెకదా। మొకమున కురూపము సురూపమును నేర్పడుటల్.

వ॥ అని యిష్టదేవతా ప్రనుతియు శిష్టకవి నమస్కృతియు దుష్టకవి నిరాకృతియుఁ గావించి పాంచాలీపరిణయ ప్రబంధ నిబంధనంబునకు సమకట్టియున్న సమయంబున.

చ॥ తలగడగా నమర్చుకొని దక్షిణపాణిని జానువంటఁగా
నలవడఁజాపుకొన్న పెఱహస్తముచే నితఁడింత నాఁడె నన్
బలువిడిఁ బాడ నేర్చెనని పాదములొత్తు రమాతుమల్ వినన్
దలకడఁబాట మెచ్చుచును నారదుఁడెప్పుడు వేల్పుపొల్పుగన్.

మ॥ కలలోనం గరుణించి నన్నుఁ బలికెం గ్రమ్మేక్షు కోదండ హ
స్తలతాకృష్ట ధనుఃప్రకాండ విగళద్ధారాళ సారామృతో
జ్జ్వలమాధుర్య నిదానచూడ్కుడుత నాంచారూర దాచ్ఛాదనాం
చలవిచ్ఛేదన సాధుసీధు సముదంచద్దంత వాగ్వైఖరిన్.

క॥ పాంచాలీపరిణయకవి। పంచాస్య భవత్ప్రబంధపదసంబంధ
ప్రాంచనము సుహృత్కవి రా। ట్కాంచనము సహృ ద్విరేఫకాంచనము సుమీ।

గీ॥ అల్లసానివాని యల్లికబిగిసొంపు। ముక్కుతిమ్మనార్య ముద్దుఁబలుకుఁ
బాండురంగసుకవి పద్యంబుహంవుసు। గాకమానిరాయ నీకెకలము.

క॥ అంచితమతి కృతిపీఠా। రించనకృతి ద్రౌపదీపరిణయము మాకం
ర్పించుము తెనుంగుఁగవిత విరించివిభువిఁ గాకమాని శ్రీమూర్తికవీ.

క॥ అనినన్ మేల్కాంచి విరించన జనకఘునాత్త కనక సంపాతవిలో
చన శంపాసంపాత। స్వనుకంపా కంపితాత్మ సంతాపుఁడనై.

ఉ॥ దొంగిలి యర్ధరాత్రమున దొండరడిప్పాడియాళువారికై
బంగరుగిన్నెఁ దెచ్చిన కృపానిధి యంత్యజు దాసరిన్ స్వకీ
యాంగముఁ జేర్చు రంగపతి యంగజుతండ్రి మదీయకావ్య సా
రంగ విలోచనామణికిఁ బ్రాణవిభుండట భాగ్యమెట్టిదో.

క॥ అర్భకులభాతి నవరసగర్భిత సందర్భలహరిఁ గరఁగని భూభృ
న్నిర్భాగ్యుల కిత్తురె వైదర్భి నిర్భీకశంక దర్పితకవితల్.

వ॥ అని యుద్యోగింప యద్దేవతాపురంధరునకుఁ గాపురంబై ధరాపురంధ్రికి నూ

క॥ రంగై యసదృంగస్ఫురంబునకుఁ గొల్వైరయై యపరిమిత ఘనపురంబైన శ్రీరంగ
పురం బభినుతించెద.

క॥ దితిజరాజసుజాత దేవపూజాగృహం బుభయ సహ్యాత్మజా మధ్యమభూమి
భక్తాంఘ్రిరేణుభాగ్భుక్తిముక్తిదం బు మునివాహనాంఘ్రిస్థ మోక్షదాయి

క॥ తిరుమంగయకృత ప్రథితసప్తసాలంబు చంద్రపుష్కరిణీకా జన్మసీమ
ధర్మవర్మాది భూధవ తపఃఫలరాశి కాశీవసత్యభాగ్యస్మరణము

వ॥ కుంఠితాన్యోప కంఠసోత్కంఠ వన్య। కుంఠకలకంఠ ముపరమై కుంఠమనద
మొత్తపుబడారుముంగిటి మొదటివేల్పు। గొంగదారప్రహాఁకుటలరు శ్రీరంగములరు.

క।

లయగ్రాహి.

అంగము త్రివేదికి మృదంగము కళానటికి సింగము మదాధికకురంగముల కెల్లన్
క। శృంగము శుభాద్రికిఁదరంగము యశోబ్ధికిఁ బతంగము ప్రకల్పిత భుజంగముల కెల్లన్
సంగము సుఖోన్నతికి భృంగము వనావనికి భంగము రిపుద్విపతురంగముల కెల్లన్
క రంగము విభూతికి మతంగము గజాళికిశతాంగము మురారికి సిరంగము దలంపన్.

సీ॥ నింగిఁబారక్ కవేరజ మునింగి సిరంగని సేవచేసి యా
పొంగలి ముద్దమ్రింగి విధుపుష్కరిణీజలమాని మానితో
త్తుంగ తరూత్తమోపవనిఁ గూటి సిరంగములోన నున్నవాఁ
డుంగను నాయుటంకు టకటాంకుపురంబుల కొప్పురంబులన్.

॥ ఆరంగమునకు నధిపతి। సారంగము రంగశాయి సారంగమదా
శ్రీరంగన్నిటులాంగుఁడు। దోరంగద ఝణఝణంకృతుల సిరులొసఁగున్.

ఉ॥ శేషాచలాధీశ భీషణనిశ్వాస మాతరిశ్వగ్లాని మాన్పకొనఁగ
నాహోబలాహార్య కాహలాకర స్తంభ సంభవోద్గత శిఖాగ్రమముదీఱ
సింహాద్రి దైతేయ సంహారసమయోద్ధ దృష్టిదంష్ట్రానల సృష్టితొలఁగ
హస్తిశైలాజ ప్రశస్తహోమమహాంతాశ జాతాపఘన ఘనౌష్ణ్యంబుదీఱ
నుభయసహ్యాద్భవా మధ్యమోర్విచేరి। గాఢపవలిదిండిపాన్పుపైఁ గడమపడక
పవ్వళించిన శ్రీరంగభర్తకర్త। చల్లఁగాఁ జూడఁ జెల్లదె యెల్లజనుల.

సీ॥ అప్పుదిద్దినవాని యటులు వేగినడాఁక బొమ్మలాటలుగన్న భోగిపగిది
మధుమాసగమన తామ్యన్మానసుని సూడ్కి వాసిగా నాఁకొన్న వానకరణి
స్వసమానసుహృద్వినాశ శ్రోత్రువిధమునఁ జారణావాస్యాదరం భరసరూఢి
బహుకాలకృతశీతో భృంగసంగతుభంగి బహుళభూతాంతభావుభాతి

నుభయసహ్యాత్మజామధ్యమొదవెనంచు। నిగమవాఙ్మనోవేద్యకన్ దెరవుచున్న
పూర్ణకరుణామృతముచల్లు భోగిభోగ। భాగవిశ్రాంతు శ్రీరంగపతిఁదలంతు.

మ॥ కటిచక్రంబు గళంబుకంబువు ధనుఃకాండంబు భ్రూవల్లి కా
ళటి రోమాళితలంబు ఖడ్గము భుజాద్వంద్వంబు దండంబు వె
న్పటికిన్ బ్రోవఁగ వందిబృందముల నేర్పాటొప్పఁగాఁ జేయు ముం
గిటి రంగన్నిధి రంగభర్త నితరుల్ కీర్తింపఁగా నేర్తురే.

ఉ॥ ఎన్నఁడు సహ్యభూభవన మించుక గాంచుట తానమాడు టిం
కెన్నఁడు సప్తసాలగమ సేవ్యిత మెన్నఁడు గారుడధ్వజ
ప్రోన్నతిఁజూచి యడ్డపడఁబోవుట యెన్నఁడు పన్నగేంద్ర శా
యి న్నినువేఁడు టెన్నఁడొకో యిందిరమందిరు రంగమందిరున్.

ఉ॥ ఉండిన శేషశైలమున నుండుట చక్కన కాకయున్న వే
దండ నగప్రకాండపతి దండనయుండుట లెస్స యట్లుగా
కుండినఁ గుండలీంద్ర శయనా పరిశాయి నినున్ భజించి నీ
యండన యుండుటల్ సుఖములం డ్రుదు రమావిభు రంగవల్లభున్.

సీ॥ రావణకుంభకర్ణ ద్విపేంద్రములకు సింగంపువేయి మారంగశాయి
వెంకలపంకాంధ మింకింపఁదగు పొంకపుం గన్నుదోయి మారంగశాయి
కన్నబిడ్డలఁ దేవఁ గాంచి శీకులఁ బ్రోవ బంగారుతాయి మారంగశాయి
వడవడిపిల్ల గిర్లడియనికిడ నాథునింగూడు రేయి మారంగశాయి
నింగితజ్ఞులహాయి మారంగశాయి। మంగయబలూంత చేయి మారంగశాయి
యంగదభృతానుయాయి మారంగశాయి। భృంగసంకాశ కాయి మారంగశాయి

సీ॥ పాఁపపూపాన్పుపైఁ బవళింతగన్నవాఁ డడియని ప్రోల్మొగంబైనవాఁడు
తలగడ సొంపుగా వలచేయిడినవాఁడు తొడఁజాచు నెడమకేల్కడిమివాఁడు
పుడమిలచ్చియు నొత్తు నడుగుఁదమ్ములవాఁడు పడమటితలయంపిఁ బరగువాఁడు
జేజేతపసిపాట చెవిసోఁకవినువాఁడు తాతపొక్కిటి చక్కిఁ దనరువాఁడు
మేటిగుడికోట లేడింట మెలఁగువాఁడు। గాడ్పుకడలికవాఁకయగడ్తవాఁడు
తొంటికబ్బంపు మొదటిపల్కింటివాఁడు। కలఁకగడకొత్తు మాపాలఁగల్గినాఁడు

క॥ ఏతాదృగ్ధృతికంబుధి। జాతాదృక్ప్రాంకజాత శాతద్యుతికిన్
వాతాహతిజాతాంబు। వ్రాతస్రోతస్వినీ నివాసమతికిన్.

క॥ పంకజగేహాగృహికిన్। గుంకుమ సంకుమదపంక ఘుమఘుమిత హిమాం
శాంకసుపరిమళిత విమా। నాంక బహిర్మహిత మంటపాంగణమహికిన్.

క॥ శ్వసనగ్రసనవ్యసనా। భ్యసనామితకిసలరసన పర్యంకునకున్
వసనాధ్యసనత్యసనా। ధ్యసనకృశస్థైర్యసూర్య దర్యంకునకున్.

క॥ సంసారదరంసారస। హ సారసమేఘునకు ఘృణామోఘునకున్
కంసాసురహింసా భర। శంసాభరణునకు భక్తజన శరణునకున్.

క॥ కౌస్తుభమణి ఘృణిఘుసృణ పాయస్తోమీకృత భుజాంతరాంతద్యుతికిన్
నిస్తుల తులసీభృతికిన్। కస్తూరీరంగపతికిఁ గమనాకృతికిన్.

వ॥ అర్పితంబుగా నాయొనర్పంబూనిన పాంచాలీపరిణయంబునకుఁ గథాక్రమం
బెట్టిదనిన.

క॥ ఆయాజ్ఞసేనతనయా। జాయాకళ్యాణకథలు జనమేజయ భూ
నాయకుఁ డడిగిన వైశం। పాయనుఁ డిట్లనియె సరసభాషా ప్రౌఢిన్.

క॥ పాంచాలదేశమున రాజిల్లించుం గాంపిల్యపురము నిజసౌధశిఖా
కాంచనఘటఘట్టనగళి। తాంచితరవినేమి నిశ్చయదవప్రభై.

క॥ పాంచాలరాజధానీ। ప్రచజనుల్ ధీప్రపంచ పంచేషుగురూ
దంచితమంచిక లాహవ। పంచముఖుల్ భూతివిభవ పంచాస్యులహో.

సీ॥ అచటిప్రాజ్ఞుల కమర్త్యాచార్యుఁ డజ్ఞాతగణితి పత్రికవ్రాసి పంపి తెలియు
అచటి రాజనివాస మస్త్రాభ్యాస భాగ్యంబునకుఁ గాచు భార్గవుండు
అచటి కోమటుల యక్షాధ్యక్షుఁ డవసరంబై యప్పపదిరైయునులడుగఁ బంపు
అచటి రెడ్డికొమాళ్ళనల హలాయుధపాణి నాఁగునకడుగు ధాన్యంబుకొంత
అచటి యొకపాటిదొర మదహస్తులకును। నెత్తుగున్నలు దిక్కూలమత్తకరులు
అచటి లేరాచలాయంపు టలఁతితేజి। కింతరెండవతరబడి యింద్రహయము.

ఉ॥ కొండలుప్రక్కలించుకొని కుండలవంచినజాడ జాఱఁగా
నుండుమదప్రకాండము పయోనిధిదాఁటి విరోధిఁదత్ప్రయః
కాండము తొండముంగొని తగన్నగఁజిమ్ముచు బైటవైచు నే
డండములుండుఁ గొండలవిధంబున నెప్పుడు నప్పురంబునన్.

మ॥ కటకక్షోణి తురంగసంఘములకున్ గంజాప్రతేజీల కు
త్కటవాదం బొదవంగమీకునడ మీకా నిబ్బరంపంగ మె
న్నటికిన్ వేరని పోరుదీర్ప నడుమందామిండి యింద్రాశ్వముల్
నటనల్ సేరిచెఁగానిచోఁ గను టెటుల్ ధారాధరత్వోన్నతుల్.

శా॥ చూడంజూడ నొయారముల్ గులుకు రాజుల్ రాజమార్గంబులం
గూడంగూడ విరాళిఁదేల్చిన లతాంగుల్ తల్లతాంగుల్ కడుం

బాడఁ బాడ మనంబులీఁదగిన సమ్యగ్గాయనగ్రామణుల్
వాడన్వాడ గణింపనొప్పుదురు తేవల్గుప్ప నాప్రోలునన్.

శా॥ కాంపిల్యప్రమదామణుల్ మణిశలాకా రూపరేఖాకళల్
శంపావల్లి మతల్లి కాతను శిరీషల్ పూర్ణిమాసక్త న
క్తంపాకంప పరంపరాద వదనల్ తారుణ్య నైపుణ్య సూ
ర్యంపశ్యద్ధృతమధ్యకార్శ్య లఖిలశ్యామాభి రామాకృతుల్.

క॥ అమ్మేటికోట పట్టుం।గొమ్మయగుం బాడవునకుఁ గొమ్మలపై లేఁ
గొమ్మలజేజేప్రమాఁకుల। కొమ్మలకొనసున్న విరులకోఁతలె గుబుతుల్.

క॥ అప్రోలుచెప్పనొప్పగు। వప్రోలూఖలఖలారి వరధాన్యహతి
క్షిప్రకర ముసలవిసరా।బ్జప్రద్యోతన కులాధిపప్రకరంబై.

చ॥ ద్రుపదుఁడురాజు తత్పురికిఁ దుంవిలధృత్య ధరీకృతామర
ద్రుపదుఁడు సప్రమర్మద విరోధిశిరోధి మణీఘృణీస్ఫుర
ద్విపదుఁడు చక్రవాళ పరివేష్టిత భూభువనార్థి సైంధవ
ద్విపదుఁడు శాశ్వతాత్మ శమఖద్విపదుండు నృపాలమాత్రుఁడే.

క॥ ద్రోణాచార్యుల సమర।క్షోణిని నిర్జించునట్టి సుతు వాసవభూ
పాణిగ్రహణార్హం గ।ళ్యాణిఁ దనూజాతఁ గాంతునని యతఁడంతన్.

శా॥ గంగాతీరము చేరి యాద్రుపదభూకాంతుండు కాంతారవా
సుం గళ్యాణ గుణాఘృణాంబునిధి యాజుంగోరి యాచార్య వ
ర్యుం గావించి సమస్తసంయములు పేర్కోఁ బుత్రకామేష్టి చే
యంగా సాంగసమాహుతి గ్రహీళమా నాహూమకుండంబునన్.

శా॥ జ్వాలాభీల విశాలదేహుఁడు మహాచాపాసి భాస్వత్కిరీ
టాలంకారుఁడు వర్మధారుఁడు శతాంగారూఢుఁడై పుత్రుఁడ
క్కీలింబోలి జనించె వెంటనె మృగాక్షీరత్న మత్యుల్లస
ద్బాలేందూపమ ఫాల బాలవికసత్పద్మాస్య జన్మింపఁగన్.

క॥ ఇంచినవేడుక నపుడుద।యించిన సుతకృష్ణ సుతుఁడు ధృష్టద్యుమ్నుం
డంచు నశరీరవాణి వి।రించిసముల్ మెచ్చ నుచ్చరించె నిజేచ్ఛన్.

గీ॥ యజ్ఞహుతవహ్ని జనియించు యాజ్ఞసేని।సంజకడమబ్బు నడుచక్కిచంద్రరేఖ
చిగురుక్రొమ్మావి చేరిన చిన్నిచిలుక। నిచ్చలపుఁగెంపుతాళిలోఁ బచ్చవోలె.

క॥ ఆక్షితిపతియాజునకున్। దక్షిణధేనువుల లక్షుదయచేసె ప్రజన్
రక్షించి సుతులనిద్దఱి। వీక్షించి ప్రమోదలహరి విహరించె రహిన్.

శా॥ భూమిఖ్యాతముగా మఖాగ్నిముఖ సంపూర్ణోదయా కోకిలా
దేవీగర్భ సుధార్ణవామృత సముద్రీ నిద్ర వొమ్మించు హే
లావైభూషల సౌధవీథికల జోలల్పాడి యాడింతు రా
లావణ్యాంబునిధుల్ వధూమణులు తొట్లం బెట్టి రాజాత్మజన్.

గీ॥ కోకిలావెంతయు నిపించు కుచములించు। కోకిలాదేవి మధుమత్తకోకిలాల
లాప ద్రుపద వధూటీలలామ యొక్క। నాఁటఁ బెంచుకుమారులఁ బూటఁ బెంచె.

క॥ ప్రాయంజదువన్ గేయమ। జేయతఁ జేయంగ సాముచేయన్ ఖండా
గ్రేయన్ హయమెక్క నుపా। ధ్యాయులకడ బాల్యమునను ద్రౌపదినేర్చెన్.

ఉ॥ ఏయుఁగతోరమార్గణము లివ్వలికవ్వలి కద్రిమాయఁగా
గ్రేయు ధరాస్థలిన్ సబిళి వెంటనె గాంగఝురంబులేనఁగాఁ
జేయును నుగ్గునూఁచములు చెట్టును జట్టును గొట్టి బిట్టుగా
నాయనలాయన ప్రభువుఁ డాయన యౌవనగర్వసంపదన్.

క॥ అప్పిన్ని చెలువ దాఁగన। ప్రముచ్చిళ్ళు నాల్గుకంబములయాటలు మే
ల్మచ్చులును గచ్చకాయలు। నచ్చన గండ్లాను సరివయస్యలతోడన్.

గీ॥ మూఁగుఁదేఁట్లన ముంగురుల్ ముడికిఁగూడ। రేఁగుఁబండ్లన బొమ్మనరేఁగునట్టి
లేఁగుచములాఁడు పోఁడిమితోఁ గుమారి। గోఁగుఁగామవిధంబునఁ గొంతయొదిగె.

ఉ॥ చొక్కపుఁ గట్టుగట్టి పిరిచుట్టుగఁ బుట్టముఁ జుట్టి చూచితా
గ్రక్కునఁ జైఁటవైచుఁ బ్రజగన్గొన ముంగిటఁ గేఁగి దావిచా
టక్కడఁ గోరు నాత్మపతి గోర్జునుఁ డౌననఁబోయి శీర్షముం
జక్కఁగ వాంచు నిందుముఖి శైశవయౌవన సంధిసంధిలన్.

ఉ॥ చొక్కపుమల్లెమొగ్గలయి చూపఱకన్ బదరీఫలంబులై
చిక్కని పోకలై విరులచెండ్లయి నిద్దపునిమ్మపండులై
చక్కని బొంగరమ్ములయి జక్కవలై యుపరంజిబిందెలై
ముక్కలునిక్కి పిక్కటిలె ముద్దియకుం జనుగబ్బి గుబ్బలుల్.

క॥ జిగిలోజిగి మొగమునకున్। బిగిలోబిగి చన్నుఁగవకుఁ బేదతికములోఁ
దగు పేదతికము నడుమున। కిగురుంబోఁడికి వయోమహిమ వహికెక్కెన్.

ఉ॥ కన్నులువిప్పలై నగుమొగంబునకుం దగునన్నె దెచ్చె నున్
జన్నులుగొప్పలై యురముచక్కికి వన్నియ దెచ్చెఁ బెన్నెరుల్
వన్నియ దెచ్చె సోగలయి వాటపువెన్నునకుం గటీతటం
బున్నతిగాంచి కౌనున కహూయన వన్నియ దెచ్చె నిచ్చలున్.

సీ॥ కచపాళిరుచికేళి గప్పఁగప్పినయప్పుడె పికిలి పల్లివట్టించుకొనియె
జఘనభారము కొంతజనియించినప్పుడె రథమునకలఘు చక్రంబమర్చె
మందయానప్రౌఢి సందుగొన్నప్పుడె యంచ తేజీఁగట్టె నరదమునకు
గొప్పలు గుబ్బలైనప్పుడె చైత్రయాత్రకుఁ బూర్ణఘటులు లెదుర్పడియెననియె
నింతిబొమతీరుగనిన విల్లెక్కువెట్టెఁ। జూపుక్రొవ్వాఁడిచేతిఁ దూఁపుదాడిగాఁ
బంచబాణున కెటువంటిబలిమి యెంత। జయముగలిగించెఁ బాంచాలి జవ్వనంబు
ఉ॥ సింగము లెన్నిపుణ్యములు చేసెనొ యేమితపంబుగాంచెనో
భృంగములుం గురంగములు నేసుకృతంబొనరించెనో నదీ
భంగములున్ భుజంగములు బాపురె ద్రౌపదియంగముల్ బలెన్
సంగతిగన్నవంకఁగడ చాలఁబ్రసిద్ధములయ్యె నిద్ధరన్.
శా॥ కాంపిల్యంబున కెంతకీర్తిగలిగెన్ గాండీవి కెంతశ్చెనై
లింపప్రస్తుత బాహుతేజమల కీలిజ్వాల కెంతయ్యె ని
ష్కంపప్రాభవ మెంతవార్తఁదగెఁ బాంచాలోర్వి కెంతర్హతన్
సంపాదించెను యజ్ఞసేనుఁడిలఁ బాంచాలీవిలాసంబులన్.
క॥ ఈరీతి వయసువచ్చిన। నారీతిలకంబు శుభమునకుఁ గౌంతేయుల్
రారే వత్తురు దామని। రారే రాయఁడు స్వయంవరము చాటించెన్.
ఉ॥ చాటినవార్త దిక్కులఁ బొసంగవినంబడినం గళింగ క
ర్ణాటకలాట భోట కరహాట వరాట వసుంధరాది రా
డ్ఘోటము హాటకప్రకట శాటికిరీట వినూత్నరత్నముల్
పాటిలఁదాల్చి రాఁదొడఁగెఁ బాటలగంధి వరించు నీటులన్.
సీ॥ కటకంబుచేరి కీకటభర్తపనిచెక్కడపుఁ జొక్కటపు మకుటంబుదాల్చె
మకుటంబుగాదని మగధనాథుఁడు ధగద్ధగలీను కుళ్ళాయి తగధరించెఁ
గుళ్ళాయిగాదని కొనచుంగుపిడుపుతో ధహాళాధిపతిచుట్టెఁ దగడిపాగ
పాగగాదనుచు లంపాకపాలుఁడు గట్టెఁ జెంగావి సరిగంచుజిగిరుమాలు
మజిరుమాలువుగాదని మత్స్యనేత। చెంపసిగఁ గెంపుతాయెతు చేరుఁజేర్చె
గొరసిగమానినెరి సేసకొప్పుఁబెట్టి। మొగిలిరేకులు ముడిచెఁ గాంభోజవిభుఁడు.
సీ॥ భోటభూభుజుఁగాంచి లాటభర్త లలాటపట్టిఁ గప్రపుఁజుక్క బొట్టుపెట్టెఁ
జుక్కబొట్టుండంబు చూచికాదనిత్రోచి రేఖమిఱ విభూతిరేఖదీర్చె
భూతియేతిరంచుఁ బొనిచ్చి పన్నీట నామంబుపదనిచ్చి నాభిఁదీర్చె
నాభినామముపుచ్చి శోభిల్లు మృగనాభి కలికపోలిక తిలకంబుదిద్దె
నీటుమీటాయెఁ బాంచాలి నినువరించు। నంచు రాకొట్టు జట్టుమోమట్టుచూచి
యట్టులైనను భట్టి నాకట్టువర్గ। మిక్కడనెయిత్త ననుచు నీటెక్కసలిగె.

శా॥ ముష్టిగ్రాహ్య బహూపవీతకము దోర్మూలా చ్ఛపచ్ఛోటికం
బస్తాఘ్యాయ సమస్తపుస్తక వృతవ్యాసమ్ము రుమ్లానిమ
త్కృష్టాధోంశుక నాగవల్లి తురగస్థప్రాంజలి స్వస్తియా
శిష్టగ్రామ్య సుధీజనమ్ము చనుదెంచెం దత్పురీవీథికిన్.

సీ॥ ఇప్పుడే తెంచితిరే లెస్సలా మీపురాణంబు విందురా రాచవారు
రామవధానికె క్షేమమా సామమాద్యంతముల్ మావద్ద నభ్యసించె
మాఃష్యుఁడే వారిమాధ్వరి పిన్ననాఁడ మునుచెప్పితిమి కాండత్రయంబు.
నోహోహోహొ హో కంటిమే హరిన్ మనజనార్దను సూత్రపాత మెందాఁకవచ్చె
నారసింహాయ పేరిటి నడిమివాని। వడుగు చేసితిరో లేదొ పడుచు పెండ్లి
వింటిమే కద యనుకొంద్రు వీథిఁజేరి। యుత్సవముఁ జూడవచ్చిన యాళ్వద్విజులు.

సీ॥ దట్టంబుగ నిటలపట్టిఁ బట్టియలుగాఁబెట్టిన తిరుమణుల్ పేటులెగయ
గట్టిగాఁగఁబ్రపన్న కట్టుగాఁగట్టిన శీర్షంపుఁదిరుముడి చేలలెగయ
మడకతోఁబట్టు పచ్చడపుఁ గప్పులలోన జగ తిరుమణిపొడల్ సందడింప
నొకచంకఁ దిరిపగూడొక బుజంబునఁ దివాసానిన ముదిపిళ్ళ డంటినడువ
నళఘుసింగరి యుప్పళియప్పయాళు। వారుభట్టరు పాటరు వడఘునంబి
యప్పగా రాదిగాఁగల యఖిలదేశ।వాసు లాచార్యపురుషులు వచ్చిరచట.

క॥ పుశమిన్నోకారించిన। వడితోఁ జేయూఁది శ్రీనివాసయగారే
యడియేనని మొండోరులుం। బడి రయగాండ్రసలు పెంటపట్టిన కచటన్.

ఉ॥ చేదలిరద్దముల్ గొనలఁజేరిన వెండికడెంబులున్ సొడల్
పాదములున్ నొసల్ పసపుపట్టెలు వీనుల లక్కయాకులున్
బాదుకొనంగఁ బుట్టములు భాసిలఁబ్రోల్గుడువంగ నేర్పరుల్
వైదికజాతి ముత్తయిదువల్ చనుదెంచిరి ప్రోలుచేరఁగన్.

ఉ॥ జెట్టియు బక్కగొల్లయును జేటికలిద్దఱు బంట్లు నెత్తిపైఁ
బెట్టిన బోనపుట్టికయుఁ బెంచినదాదియు మైలసంతఁగొ
న్నట్టిహయంబుపై యరుసునప్పల బాపనవెచ్చగాఁడు రాఁ
జుట్టపు రాచపల్లకులు చూడఁగవచ్చె నృపాలువీటికిన్.

చ॥ పసపిరుపూఁత మోమిరచ పట్టుపటంగఱు చీరగట్టి తాఁ
గసిబిసి యమ్మకమ్మునకుఁ గానివిజాళ్ళు నమల్పాలంతితో
నసిమి బుజంబుపై నిసుపునాని కటీతటిఁ గూనలమ్మకో
కెసఁగిన కట్టుగట్టి యొకయింతి నడంగని రూరఁ గోమటుల్.

ఉ॥ ఎద్దులఁజూచి మెచ్చుటల నిద్దఱుముగ్గురు నవ్వులాడుచో
గ్రుద్దుల గుంటుపోక కొఱకున్ బసయొట్టుల జొన్నదుక్కిలో
సుద్దులసుద్దపుం బరువుఁజూపుటలం బెడమాటచద్దులన్
గద్దఱికోడెరెడ్లు నడగాంచిరి గంజిమడుంగు రింగులన్.
ఉ॥ కట్టిన పెద్దపుట్టములు కమ్మలతోఁబడి కేల్గళంబులం
గట్టిన పైఁడిపాదములు గన్పడభర్తల నింటివద్దనే
పెట్టి తనూజుఁడల్లుఁడును బెద్దఱికంబున కంటివెంటరా
దిట్టలు రెడ్డిసాను లరుదెంచిరి పుక్కిటి వీడియంబులన్.
ఉ॥ నట్టువముట్టుకాండ్రు కెలనంబొరికుండలు పువ్వుదండలున్
బట్టిన బూదిగిన్నియలు పళ్ళెరముల్ పయిగంటమగ్గపుం
బట్టురువారమట్టు శివబాపనతండము దండఁ గోఁడెకాం
డ్రట్టునిటున్ బరాబరుల నగ్రమునం దతికారులేగఁగన్.
శా॥ వీక్షానద్ధ విశుద్ధయాన మసకృద్వీటీద చేటీసుతాం
సక్షుణ్ణాత్మకరంబు పశ్చిమచర స్వస్వర్ణ సంధాయకా
ధ్యక్షానీత భటార్భకంబు జననీతాలక్రియం బర్థ
వన్నిక్షేపంబు దిగంతదేవగృహ గాణిక్యంబు చేరెంబురిన్.
శా॥ లంకారాజ్య ధురంధరాభిముఖ లీలాభాష్య కృద్భవ్య ప
ర్యంకాభోగశయా శయార్పిత గదాహంకార నిర్భిన్న ని
శ్శంకాతంక విశంకటాసుర శిరస్సంయుక్త ముక్తామణీ
పంకానద్ధ కిరీటపాటన పటుత్వాశాయుధా శాంబరా.
క॥ విటఙ్కంఖాణ ఘృణీ ప్రావృట్కాల పయోదరచిత వేణువినోదా
చూటుక్కుడుత నాచమాముఖ। నిటాక్కముక సకలసుకవినికర చకోరా.
పంచచామరము॥ మరుద్వృతా సుధాప్రవాహ మధ్యహృద్య మందిరా
మరుద్వృధా విరోధకృద్వి మర్దనాసికుర్దనా
గరుద్రుధాతుకార్థ బద్ధగంధ వాహనా
గురుద్రుధార్మికాప్తగుప్త గోత్రజైత్రకీర్తికా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్రభజన ముద్రకవి పట్టభద్ర కాద్రవేయాధిప వరసమాగత సరస సారస్వతలహరీపరిపాక కాకమానిప్రబోధ బుధకవిసార్వభౌమపౌత్ర రామలింగభట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయ మూర్తి నామధేయ ప్రణీతంబైన పాంచాలీపరిణయంబను మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

పాంచాలీపరిణయము.

ద్వితీయాశ్వాసము.

క॥ శ్రీరంగధామపోషిత। సారంగలలామ చక్రశంఖప్రేంఖ
ద్ధోరంగసీమకమలా। నారంగఫలామలస్తనన్యస్తకరా.

వ॥ అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె.

శా॥ గాంధారీతనయాగ్రణీరచిత లాక్షాగేహ భూహవ్యవా
ట్సంధిం జిక్కక యేకచక్రపురి భిక్షాదీక్షసంసార దు
స్సింధుం దాటి ధరాసురాకృతులతో శ్రీసత్యవత్యాత్మజా
జ్ఞం ధర్మానిల శక్రభూముఖులు పాంచాలోత్సవోత్సాహులై.

చ॥ అలఁతియరంగుముంజవికె యావపుబూడిద పూఁతకోఁత పెం
కలమ దురందునిండు ఘటికాక్రయధాన్యపుఁ గువ్వలాసనం
బులు గోడెతోళ్ళు జాగిలపు ముంగిలిచట్టులు చట్టిమూఁతలుం
గలుగు కులాలగేహము ప్రఘాణము చేరిరి పాండునందనుల్.

క॥ అట్టియిలు కాఁపుఁ బోడగని। సెట్టీ యీపూఁటకిట వసించెదమిమ్మా
పట్టని యచ్చటఁ గుంతిని। బెట్టి నృపులు చనిరి ధరణి భృన్మణిపురికిన్.

వ॥ చనిచని పలుచని రాచనిలయంబులు దెలుపని వెలిపాళెంబులు గడచి వడచిక్కు
లడంచిన జడ చిత్రవర్ణ పర్ణతూర్ణ రతగపతగక్షత గాత్ర శతపత్ర కులముకుళ వికలి
తాకలితాభినవ సౌరభ సౌభాగ్య నభస్వద్విభవ పరాభవ విభావిత భామినీరతిశ్రాంతి
భారంబగు పరిఘాపారవారంబు విడిచి యరాబులోనడిచి ధరాసురాంబుద నికురుం
బంబు వెంబడింబడి యంబడరిన యంగడియంగడిం గడుపింగడించిన కాంచన
చరణపట్టాంబర డంబర నూతన కేతన చామరస్తోమ రమణీయమణితోరణ వారణ
జపాకిసలయప్రసూన నానావితాన కాయమాన వితానంబు లవలోకించి కించిదవ
కాశ రహితప్రవేశ కురుకుకురుకాశ కరూశ కోసలాది దేశాధీశ సేనాబంధుర
స్కంధావారంబులు చేరి తదీయ భూరిభేరీ శంఖపణవ కంఖాణాది పుంఖానుపుంఖ
విశృంఖల ఘోషణాశేషమానుష కోలాహలంబులచేత నూటాఱు సంతలేకీభవించిన
భంగి వెయ్యారులు పైయేరులు దెంచుకొన్న తెఱంగున సప్తమంథరమథిత సకలసాగరం
బుల చందంబున. ఘూర్ణిల్లుచున్న ప్రజం గాంచి యన్యోన్య చిరకాలదర్శన కృత
ప్రణామోపగూహనంబును బరస్పర బంధువృత్తాంత ప్రహృష్టంబును హరిద్రాముద్రిత

పరిణయపత్రికాపఠన కంపితోత్తమాంగంబును గగనయంత్ర విలోకన నిటలతటఘటిత ప్రసృతిపాణియు నిజసహచర సుహృద్వియోగ ముహుర్ముహుర్బాహుతలాహ్వాన పాదాంగుష్ఠ దీర్ఘోత్తిష్ఠ దాశావలోకియు శ్రవణరాహిత్య హస్తమస్తాభినయ వార్తాప్రవర్తకంబును ద్రౌపదీ కృశోదరీ దర్శన వసంతసమయా వ్యథారథాంగాప్తావలోకనాకులంబును బాంచాలీ సమాగమన కాలక్షేప నిజనివేశ పౌనఃపున్యగమనాగమన కేవల చలమానమానసంబును నైన మానవసంఘంబునడమం జొచ్చి సమీహిత సమీప సమీచీన చీనాంశుకాంచల సంస్పృష్టిమాత్ర సంతుష్టచిత్తులను వృత్తవక్షోరుహాముఖ క్షణదాధ్యక్ష వీక్షణ క్షణక్షత క్షణక్షణ క్షుత్పిపాసాక్లేశులను నిర్దయ సమ్మర్ద మధ్యమిథ్యామధ్య హాస త్రుటలటాకులస్థల కులవిమర్శి దూరదర్శి విపశ్చిద్విటులను ననేకహాయనంబుల కగపడి యొండొరులం గొంగులాడిసి వ్యవసాయ వ్యవహార ఋణవ్యాజంబుల కెమరుపలుకులం గొట్టులాడు నాగ్రహారిక గ్రామణులను గాలుమెట్టుటకుం గేలుదట్టుటకుం జీరచించుటకుం గేరడించుటకు నిష్టంకించి ముష్టాముష్టిం గచాకచిం గలహించువారల వహించుకొని చేపట్లకుం బూను జానపదులును బడుగులైదుగు రత్తఱి నుద్దులై పిడిగ్రుద్దులాడుటకుం గాలుద్రవ్వనితరేతర త్రుటితోపవీత జానుతలాంగుళీ పంచకసంచర మష్టపరిభ్రష్ట పరిణయాష్టాదశవత్సర మత్సరభూవియచ్చర వత్ససముచ్చయంబులనుజూచి నగుచు సవ్యసాచిముఖులు కృతహోమధూమ ప్రకాశంబు వినిర్మితయంత్ర మత్స్యంబు గంధాక్షతమాల్య సమర్చిత పంచకాండ ప్రకాండ కోదండ దండంబు చతుస్సీమా పరివృత కుసుమవాసనాలంకృత సర్వసర్వంసహాధిప విరచిత సమంచన్మంచ సంచయంబు పాంచాలగోత్రాకళత్ర వేత్రధారాదూర నివారిత మనుజవ్రజంబు మహారాష్ట్రభటభుజాలంబి చర్మభస్త్రికా శస్తపన్నీర ధూతధూళిపాళిభరంబు క్రమసామ్రాణిధూప ఘుమఘుమాయమానంబగు రంగప్రదేశంబు ప్రవేశించి రంత.

ఉ॥ ముక్కరఁబెట్టి గట్టి హురుముంజి చౌకారపు ముత్తియంబు చే
ర్చుక్క యమర్చి చెక్కులను జొక్కపుపంజుల కమ్మలుంచి య
మ్మక్కన మీఱుమేలు కడియమ్ములు గొమ్మని వ్రేలిపచ్చరా
చెక్కడపుంగరంబు దయచేసి తనూభవఁదల్లి వంపినన్.

గీ॥ తెలువక్కై దండయంది యందియలు మ్రోయఁ। గంకణకరాబ్జహతిఁ గాంచి గల్లుమనఁగఁ
గచభరకుచావలగ్నముల్ కంపమొందఁ। గంబుకంధర యంతఃపురంబు వెడలి.

సీ॥ పాదముక్కటి పట్టుపరపుపైఁ బవళింప మెట్టికపై యంఘ్రి మెలఁతమొత్త
నవటుపై నెరుగూఁత హస్తతలంబొప్పఁ గడమ కేల్ వీఁబంతిఁ గౌఁగిలింప

నొకకపోలము సఖి సూక్తికిఁబనియాన నొకచెంప మకరిక కొడఁబడంగ
డాచూడ్కి ముకురతటంబు పైనటియింప వలచూపు చేమోడ్పు సెలువఁబిలువ
నడిమిసోవడి కొక్కింతపడమరంట। చక్కిచిక్కొవ్మ తుదపనుల్ నిక్కుచొక్కు
టంపు టేకాంత సౌధంబు టాకులోన। యువతి పాంచాలి కొలువున్నయవసరమున.

ఉ॥ గల్లతటంబునం జెమటగ్రమ్మ హుటాహుటి బోటివచ్చి యో
పల్లవపాణి నిన్ బిలువఁబంపిరి నన్నిట రాజుగారనం
జల్లకియెక్కి యా కొరకొమారిత గొల్లలు సౌవిదల్లులున్
జిల్లరదాదు లూడిగపుఁ జేడెలు చెంతల సందడింపఁగన్.

ఉ॥ కట్టలుకట్టనై తనదు కట్టెదుటన్ జయవెట్టి పాటనల్
పెట్టెడుసొమ్ములుపెట్ట కొరబిడ్డయి పుట్టుటకున్ ఫలంబు నెం
దిట్టి యొయారమిట్టి యొఅపిట్టి గభీరత యిట్టి రాజసం
బిట్టికుమారిఁగంటిమె మహి న్నహియంచు రహి న్నుతించఁగన్.

క॥ అల్లనఁజని రంగస్థల। మల్లంతటఁ గాంచి కాంచి కాంచితఘంటా
వేల్లన్మణి కటికార్భట్లి। బల్లకిడిగి పల్లవోష్ఠి పదచారిణియై.

సీ॥ బెత్తమెత్తి రుమాలు బిగివెన్కఁగట్టిన హెగ్గడుల్ కైవార ముగ్గడింపఁ
గడవన్నెయడపంబు గట్టిసావడచెక్కి శుకవాణి తెలనాకు చుట్టియొసఁగ
దోర్న్మాల రుచితటిద్ద్యుతులు తోరణకట్ట రమణుతిద్దఱు చామరములువీవఁ
గంకణపక్వ నిక్వణము జక్కిణిద్రొక్కఁ గరటియాన యొకర్తు సురటి విసరఁ
బిక్కటిల్లిన చనుకట్టు బిత్తఱింప। హొయలరిగ లిందుముఖు లండనొఱసిపట్టఁ
గడమ యుడిగంపుఁబడఁతుకల్ కదియ నరుగు। దెంచెఁ బాంచాలి రంగప్రదేశమునకు.

సీ॥ నెఱిపెట్టికట్టిన నిండుచెంగావిపైఁ గాంచికాఘంటికల్ కళవళింపఁ
గులుకుగుబ్బమఱుంగు కొంగులోహారాళి లేమౌక్తికంబులు లెక్కకొదవ
వెలలేనిసీరు కెంపులకమ్మపంజుడాల్ తేటచెక్కులఁ బిల్లదీపులాడ
లలితసీమంతలలంతిమణిశ్రేణి వేణిశ్రోణీభర క్షోణిగునియఁ
బాణినింద్రాణి కడియంపుటాణిపాణి। ముత్తియంబులు వెన్నెలమొలకలెత్త
మట్టియలు మ్రోయ పాటనసామ్రాజ్యలక్ష్మి। రమణి రాణించె రమణీయరంగధరణి.

క॥ రాజు ద్రుపదుండు రాజ ద్రాజన్య సమాజముల యథాస్థానములం
దేజమునసుంచి వారలఁ। బూజలు గావించె సదయపూర్ణ హృదయుఁడై.

గీ॥ అప్పు డొప్పులకుప్ప కకుప్పవిభులఁ। దప్పకంటఱ ప్రభులఁ గందర్ప నిభులఁ
గొప్పకన్నుల జెప్పలు విప్పికనుచు। నిప్పుడాదండఁ గొనినడల్ గుప్పళించె.

క॥ గంధవహ సఖసమీపగ। గంధాక్షత పుష్పధూప కల్పిత పూజా
బంధుర ధనురస్త్రముల సు।ధాంధఃపథయంత్ర మత్స్య మటు చూపి వడిన్
శా॥ ఆవేళన్ ద్రుపదాత్మజుండు సహజాహస్తాబ్జమున్ బట్టి బా
హావిన్యాసమెలర్ప దిక్పతులతో నాడెన్ దొరల్ వింటిరా
యీ విల్లెక్కిడి యెవ్వఁడేని గగనప్రేక్ష్యోచ్చలల్లక్ష్యమున్
ఠీవిన్ బంచశరిన్ హరించినయతండే భర్త యిక్కొమ్మకున్
శా॥ బాహాస్తంభ విజృంభమాణ బలశుంభత్కీర్తికిన్ జాపవి
ద్యాహంకార పరాక్రమక్రమణ దక్షారాతికిన్ ఖ్యాతికై
యాహా నేఁడిదె కేల విల్లుగొని లక్ష్యం బేసి పాంచాలిఁగొన్
బాహాయాత్సన్నన కిట్టిచో నొడలు డాఁపంజెల్ల దొక్కింతయున్.
మ॥ అనియాసల్ గనిపించనాడి ప్రభుచర్యల్ గాంచి పాంచాలి కి
ట్లనుదిగ్దేశ మహీశకోటి భవదీయఖ్యాత కళ్యాణ ద
ర్శనవాంఛం జనుదెంచెఁ గాంచితె జరాసంధాంశు మద్భా సుయో
ధన దుశ్శాసన శల్యసాళ్వముఖ నేతల్ వీరు శాతోదరీ.
మ॥ ఇతఁడంగేశుఁ డతండు కేరళవిభుం డీరాజు చేదిక్షమా
పతి వీఁ డాహవదోహలాహిప మహాబాహాకఠోరాసి ఖం
డిత ఖండేతర గర్వధూర్వహుఁ డీనేపాళుఁ డారట్టక
క్షితిపాలుండు విలోకనీయుఁడు సుమీ శీతాంశుబింబాననా.
శా॥ ఏరాజుల్ సరిసాటి సోదరశతం బిర్వంకలం గొల్వఁగా
రారాజు న్మరిచీరికింగొనఁడు నీరంధ్రాప్త సంపత్కళన్
రేరా జన్వయకర్తగాఁగల కులశ్రేష్ఠున్ గళాకోవిదున్
రారాజుం గనుగొంటె మానధనునిన్ రాకేందుబింబాననా.
శా॥ అర్ణోరాశిఁ దృణీకరించి వెలిచెట్టట్టిట్టు గావించి దృ
క్కర్ణస్వర్ణ పదాంగద ప్రియసఖుం గద్దించి యుద్దామ సం
పూర్ణోదారత నీడుజోడు గనఁ డీభూలోకచింతామణిం
గర్ణుంగంటివె వర్ణనీయుఁ డబలా కర్ణాంత నేత్రోత్పలా.
సీ॥ కాంభోజ భూభర్తఁ గంటివా కమలాక్షి వరహయారోహ రేవంతుఁడితఁడు
కాశ్మీరమహికాంతుఁ గంటివా కంజాస్య కుంకుమపంక భోగాంకుఁడితఁడు
గాంధార ధాత్రీశుఁ గంటివా గజయాన సప్తతంత్రీవాద్య చతురుఁడితఁడు
గౌళధరాధ్యక్షుఁ గంటివా కనకాంగి సంగీతవిద్యా ప్రచండుఁడితఁడు

కుంతలాధీశుఁ గంటివా కుందరదన। వదనఘూర్ణితపూర్ణిమా వరనఖేందు
మందగమనా ద్వయీ ధూయమానచమర। వాలహేలాచల త్క్రచ స్రావాతుఁడితఁడు.

క॥ అహిత మహీతలధవజవ। సహితాహవ మహితబాహు జయధూర్వహునా
గ్రహగహన దవదహనునిఁ। మహామహునిఁగంటె వీనిమహిళాదహనుఁ.

సీ॥ అకళంకవరపంక హరిణాంకహైమాంబు గంధసారము వాఁడు సింధునృపుఁడు
నృగణాభినతశోభి మృగనాభి శాదంపు గీరునామము వాఁడు కేరళుండు
ఫణిబృందకురువింద మణికుండలయుతంపు సిగతాయెతులవాఁడు మగధరాజు
కటిబద్ధపరిశుద్ధ పటనద్ధకాంచన త్సరుకటారము వాఁడు దహళనృపతి
మంజుహురుముంజి ముక్తానురంజిచరణ। కంజమంజీర రుచివాఁడు కాశమహిప
కుంజరుఁడు మంజులామోద వంజులాగ్ర। కబరికావిభ్రమము వాఁడు గౌళుఁడబల.

సీ॥ హిమభానుమేనల్లుఁ డితని లావణ్యంబు దలఁచిన మశకమాత్రమ్ము సుమ్ము
శతపత్రదాయాదుఁ డీతని తేజంబు ముందరను ఖద్యోతమాత్రమ్ము సుమ్ము
చతురాననబ్రహ్మ యితనిపొక్కిటి తామరకుఁ బరాగాణు మాత్రమ్ము సుమ్ము
నిఖిలప్రపంచంబు నిక్కమీతనిడొక్క ప్రక్కకుమెతుకుమాత్రమ్ము సుమ్ము
మనుపఁబుట్టింపఁ ద్రుంపసమర్థుఁ డీవి।భుండు పదియారువేలాఁడు పిండునిండు
మిండటీకమునఁ గడముట్ట కుండుమనసు। వాఁడువీఁడమ్మ యదువంశవల్లభుండు.

సీ॥ అనిరుద్ధుఁగంటివా యనిరుద్ధబలశాలి బాణకన్యా బహిఃప్రాణమితఁడు
బలభద్రుఁగంటివా కలభద్రఢిమసారు రేవతీ గుణవతీ జీవమితఁడు
ప్రద్యుమ్నుఁగంటివా ప్రద్యుమ్నకేయూరు రతికథాశ్రుతివిధా రసికుఁడితఁడు
సాంబునిఁగంటివా కంబునిభగ్రీవు లక్షణాబ్జేక్షణాపక్షమితఁడు
సాత్యకియితండు కంటివా సత్యకీర్తి। నర్తకీహస్తగళిత సంతానసూన
మంజరీకారితానంత మండలాంత। తారకుఁడు శౌరితమ్ముఁడో తరళనయన.

గీ॥ అనుచుఁదోడెచ్చరించఁ గన్గొనుచురాఁగఁ।గనివిసియెఱుంగని విలాస గరిమగాంచి
పొచ్చెమించుకలేని యమ్మచ్చెకంటి। యచ్చెరువునొంది మెచ్చె రాజోచ్చయంబు.

క॥ పాంచాలీచంచన్మణి। పాంచాలీ కనదురోజపాళింజోళిం
బాంచాలీ కృతకుకురా। ట్చంచల దృక్చంచరీకచయముచరించెన్.

సీ॥ జడదగుల్కొనుచూపు జలదాంతచంచల యలనవ్వుచూడ్కి వెన్నెలచకోరి
కెమ్మోవిపైదృష్టి కెంపుతోనీలంబు కుచయుగాపాంగంబు కుధరతమము
మొఱఁగారుపై వీక్ష మిహిరజాంబు చరంబు వలుదపొక్కిలి దిశకొలనికల్వ
జఘనావలోకంబు జగతినాఁటినయమ్ము చరణకటాక్షంబు జలజభృంగి

లోచనానందమొంద విరోచన ప్రభాచణా చక్రవాళా చలాచలాస్థ
లీచలత్ప్రభులతను నారాచమైన। రాచకొమరిత పాంచాలి చూచునపుడు.

సీ॥ కోసలాధీశుండు మీసముల్ వడిగొల్పె నంగిచేతులఁద్రోచె నంగవిభుఁడు
జముదాళిలోఁజేయి సవరించెఁ గురురాజు శకభర్తచౌకట్లు చక్కదిద్దె
గౌళభూభుజుఁడు జాగాలకుఁ గైసాచె బంటుపైనెరిగె అంపాకనృపతి
చీరంబుతో బిజ్జబిగిసెఁ గాశ్మీరుండు దహళుండు పూబంతి తావిగొనియె
శూరసేనుండు భుజములుచూచుకొనియెఁ। గుంతలములింతయొగదువ్వెఁ గుంతలుండు
చంచల దృగంచలములు పాంచాలిఁజేరి। యుంచుకించుక మీఁదవర్షించునపుడు.

మ॥ ధృతిదూలింపని పార్థివుండు మరుబారిం గానిలంబోని భూ
పతి భూషింపనిరాజు మ్రాన్పడని భూపాలుండు చేతోగతిన్
నతిగావింపని మేదినీశుఁ డొకఁడైనన్ లేఁడు పాంచాల రా
జతనూజాతనుజాతసూతన విలాసప్రౌఢి సామాన్యమే.

గీ॥ కలజనంబుల తలఁపులో వలపుగరఁచి। కరువుగట్టిన బొమ్మ యాకలికికొమ్మ
ముజ్జగంబులు మోహాబ్ధి మునుఁగుటెట్లు। వనితపాంచాలియనిపించుకొనుటయెట్లు.

సీ॥ తులఁదూఁగు మౌక్తికంబులతోడ దంతముల్ లలితగాత్రము కల్పలతయొసంగుఁ
జాలిండ్లువెచ్చించు ధర్మకటాహముల్ ధరదయచేయు నితంబతటము
తిలపద్మములనిచ్చుఁ దీర్ఘైనముక్కుమో మంబరంబుఫలించు నసదుఁగౌను
నతనాభిశోభి పున్నాగంబుగొమ్మను బృథుచామరము సమర్పించువేణి
యెంచఁదగునీవిరీవిఁ దేలించెనౌర। కాకయుఁడిన ఘనకీర్తిగలుగుటెటులు
పటుకిరీటంబుగల నరపతికిఁగాని। కొంచెగానికి దొరక దీకువలయాక్షి.

క॥ కడుమింటిపోల్కి విడుమీ। నడుమింతయుఁగానరాదు నఖములరేఖల్
నిడుమించు లీనుకన్నులు। నుడుమీనంబులకు నెక్కుడో హొచెలికిన్.

క॥ చెవులారఁ బల్కుపల్కుల్। చవులా మకరందమునకుఁ జవులాదంత
చ్ఛవులాహా కుచములకో। కవులావర్ణించువారు కవులాచెలువన్.

శా॥ చంద్రాంతఃపురకామినీమణి విలాసంబుల్ విలోకింప మో
యింద్రాదిత్య భవావరోధమహిళా హేళాకళల్ చూడమో
సాంద్రంపుం బనిపాపయల్లు నవలాసౌందర్యమీక్షింప మో
రుంద్రశ్రోణులు మందగామినులు లాయారుల్ సాటియే దీనికిన్.

శా॥ ఒయ్యారమ్ముల యిక్కయిక్కలికి నేత్రోత్పల్ల విద్యుల్లతల్
వెయ్యారమ్ముల కమ్మవింటిదొరకున్ వెచ్చించుఁ బొమ్మంచులం
బయ్యాడుంచల మంచుబిబముల సంబాళించుఁ గెమ్మోవి తా
లియ్యాఁడుంపలమిన్న చన్నుగవతో నీడాగిరీడాపళుల్.

శా॥ అష్టాంగంబుల డాలు మేలునగు మోమచ్చక్క దృక్కోణమా
గిష్టాలాపము లాడు చేడెసలతో నిష్ఠూర చక్రాట్టు హా
ముష్టింబట్టు నడంగు మధ్యమనుచున్ మూర్ధన్యు లర్థించి రా
ధృష్టద్యుమ్న సహోదరీమణికి నేరీసాటి నారీమణుల్.

శా॥ ఈ లావణ్యవతీశిరోమణి తనూహేలాకళావార్థిలో
నోలాడంగలవాని భాగ్యమెసుమీ యోగ్యంబు సాధ్యేతర
ద్యోలక్ష్యం బెడలింపఁగూడనియెడన్ బ్రోద్దామసంచారి భూ
పాళింబోలి మదాళికుంతల వివాహంబౌను మంచుం దొరల్.

చ॥ తటుకున మంచెడిగ్గుదొర దట్టిబిగించఁగఁ జూచు రాజు దు
ప్పటిఁ గటిఁగట్టు పార్థివుఁడు ప్రజ్ఞలు పల్కుచుఁ గార్ముకమ్ము చెం
గటఁ గరుదెంచి కాంచి విలుకైఁ గదలింపఁగనోడి గుండియల్
తొటుకుతొటుక్కనన్ దిగులుదొట్టిన భూభుజుఁడయ్యె నయ్యెడన్.

మ॥ పటుచాపంబుఁ గదల్చు టెట్లు కదలింపంగూడుఁగా కెక్కుపె
ట్టుట యెట్లెక్కెడుఁగాక యాకసమునన్ డోలాయమానంబుగాఁ
జటులంబైన శరవ్య మేను శరముల్ సంధించి త్రెళ్లింగ నే
యుట యెట్లంచొక కొందఱుండిరి నిరుద్యోగాత్త చిత్తంబులన్.

మ॥ జవసత్త్వస్థిర సంధిబంధుఁడు జరాసంధుండు గోరంత త
క్కువగా నెక్కిడి యుక్కడక్కి పడియెం గోదండ దండాహతిన్
యవమాత్రంబు కొఱంతగా గుణము కొప్పందించి చేజాఱితా
మవలం ద్రెళ్ళిరి శల్యనీల శిశుపాలాదుల్ ధనుర్ఘట్టనన్.

సీ॥ కఠినకోదండంబుఁ గాంచి దండముఁబెట్టి తిరిగిచూడకపోయె మరువిభుండు
దీనితోఁగొడవేల పోనిమ్ము రమ్మని లాటుఁదోడ్కొనిపోయె భోటనృపతి
తమపట్టినాకని కీసమకట్టి వశపోని విలువెట్టిరనితిట్టి విరటుఁడేగె
విలుమట్టనేల రోఁతలుపుట్టనేల యీ యిలమెట్టరాదని యేగెశకుని
చాలుఁ బదివేలువచ్చెఁ బాంచాలిదొరకు। నట్టికదనేఁడు మనయాఁగిగట్టుగన్న
గుట్టుతోనని తనవచ్చినట్టి తెరువె। పట్టెఁ ఘోట్టాణుఁగూడి యారట్టనృపతి.

చ॥ బలదేవాదులు యాదవుల్ పదరినం బాంచాలి కొంచెంపువా
రలకుఁగూడదు గూఢరూపముల గోత్రాదేవసంఘంబు లో
పల నున్నారదె పాండవేయులకె లభ్యంబౌ వృథాయత్నముల్
వలదంచున్ వసుదేవసూనుఁడు వడిన్ వారించెఁ జేసన్నలన్.

క॥ నీలశిశుపాల మద్రనృ|పాల జరాసంధలోక బంధుతనూజుల్
చాలించి వెనుకఁదిగిచిన| వేళన్ దివిజేంద్రసుతుఁడు ద్విజసభ వెడలెన్.

క॥ వెడలి కడుఁబుడమి సల్లడ| గడగడఁ గంపింపఁ గదలి కదళీకాండం
బొడియు కరివోలె వలగా| నడిచి నతుల్ చేసి ధనువునకుఁ జేసాచెన్.

ఉ॥ అక్కట దిక్కటీరనట దాహవతేజులు రాజులెల్ల వి
ల్లెక్కుడ లేకయుండ ద్విజుఁడెక్కుడ కార్ముక కర్మమెక్కుడ
మ్మక్క యితండు విప్రకుల మాఱడిపెట్టె నటంచుఁ గొందఱే
యుక్కును లేక యిట్టిపని కొగ్గునెయం చొకకొంద ఱాడఁగన్.

శా॥ పూర్వాభ్యస్త శరాసనుంబలెఁ గరాంభోజంబునం బట్టి వి
ల్మౌర్వీ ధూర్వహనంబు గాఁగ నవలీలన్వంచి పంచాస్త్రత
గ్గీర్వాణాస్త్ర శరవ్యమవ్యయగతిం ద్రెళ్ళంగ నేసెన్ సురల్
శర్వాణీశుఁడె యీతఁడంచు సుమవర్షంబుల్ ప్రవర్షింపఁగన్.

శా॥ వీనిం గన్నది తల్లిగాక నరుఁ డుర్విం బుట్టినం జాప వి
ద్యానైపుణ్యము లిట్టులుండవలదా యౌరా భుజాగర్వ మా
హా నిశ్శంకధృతిన్ సతేజుఁడు ద్విజుం డాభూభుజుండంచు న
చ్చానం గాంచు వియచ్చలోచ్చయము మెచ్చంజొచ్చె వివ్వచ్చునిన్.

ఉ॥ ఎంతటివన్నె దెచ్చె గుఱియేసి యితండు ద్విజన్మజాతికిన్
వింతయటంచు రాజులగణింపక తిట్టుచు గేలిగొట్టుచున్
గంతులువైచుచుం దలకుఁ గట్టిన చెంగగవైచి పట్టుచున్
గొంతులురాయఁ గోయనుచుఁ గూఁతలు వెట్టిరి గ్రామ్యభూసురుల్.

క॥ మనలో మనమిటు పోరిచూ|పున నుండిన నుంటిమేకముగ నుండినఁ గుం
భిని యేలమెయని భృగురా|మునిఁ దిట్టిరి శ్రోత్రియోత్తములు ముంగోపుల్.

ఉ॥ ఆసమయంబునం దజహయాసమయాన యొయారిరంగ సం
వాస వసత్ప్రసన్న ముఖువాసవసంభవు సాయకాసనా
భ్యాస నవప్రభావ వృషభాసన శాసనవాసనాభరున్
బ్రాసవదామకంబు మెడపైసవరించి వరించెఁ బూజలన్.

శా॥ పాంచాలాత్మజ పాండునందను వరింపం గాంచి మమ్మెల్ల రాఁ
బంచెం బంచినవాఁడు చుట్టముబలెం బట్టిన్ సమర్పింపక
భాషించ చ్చంచలలక్ష్యమేయుమని మాయల్ పన్ని కన్నెం బ్రసా
దించె న్విప్రునకంచు నాద్రుపదుపై దిగ్రాజు లత్యుగ్రులై.

శా॥ రాజన్యాధముఁ గొట్టి పట్టణము చూఱల్వట్టి రాజ్యంబు వి
ఘ్రాజద్వైఖరిఁ గట్టికొన్నఁ గద కోపంబాఱుఁ బాఱుండు దో
స్తేజంబేఁది తలోదరింగొనియె భూదేవుండవధ్యుండు ని
ర్వ్యాజుండే లతఁడుండ నిమ్మని రణవ్యాపార మేపారఁగన్.
క॥ పాంచాలరాజుఁ గదిసినఁ। జంచలపడి యతఁడు విప్రసభ మఱుఁగుచొరం
గాంచి ద్విజకోటి నిజబా।హాంచిత దండంబులెత్తి యనికిండొడరన్.
ఉ॥ కవ్వడి నవ్వుచుం బలికెఁ గాంచనగర్భకులోద్భవాళితోఁ
జివ్వలుమీరు సాఁపుకురె శిష్యునిఁ జూడుఁడు క్రొవ్వెదల్విడన్
జిన్వెదఁ గ్రొవ్వెదం గల యశేషవిరోధుల యీశిరోధులన్
జివ్వకుఁ జువ్వరించు ననుఁ జెంతలగన్గొనుఁ డుండకుండగన్.
క॥ అనికాంచి యనికిఁ గొంచక। చనుదెంచిన కురుబలంబు శతమఖజుఁడు వి
ల్గొని నిలిపెం గోపాటో।ప నటత్ఫణిబృందమునకు బదనికవోలెన్.
క॥ గాండీవి మొనసి చండిమ। గండిమవిక్రమము వాఁడు గాఁడనఁగా ను
ద్దండత రువెత్తి మాఁకుతి। దండధరుండనఁగ దండదార్క్రానునంతన్.
క॥ బలభిన్నందనునకుఁ గురు।కులతిలకున కపుడు పోరు ఘోరంబైనన్
దలవడఁకఁ బఱచెఁ బరచయ। మెలుఁగెఱుఁగున్ జేసి రెడ్డియెఱుఁగునటంచున్.
శా॥ తాలోత్తాల ధనుర్ధరుఁడు నరుఁడంతం జెంతనే తెంచు దో
స్సాలాంకుండు మరుత్తనూభవుఁడు లక్ష్యంబేసినం బోవ న
ప్పాలాశాంగుఁడు ధర్మజుండు కవలప్పార్శ్వానుగుల్ సుమ్మనం
దాలధ్వంసకు శీతలోక్తికలరెం దాలధ్వజుం డయ్యెడన్.
క॥ త్రిజగన్నుత బలమాద్య। ద్భుజునకు దుశ్శాసనునకు ద్రుపదసుతునకున్
విజయునకుఁ గర్ణునకు వా।యుజునకు శల్యునకు ద్వంద్వయుద్ధంబయ్యెన్.
మహాస్రగ్ధర॥ నరుఁ డాఁకెం గర్ణుఁడంతం దరణితనయునిం డాఁకె గాండీవి తద్దు
ర్ధరదోర్దండాగ్రజాగ్రత్కఠినధనురితాస్త్రంబు లభ్రింబుగప్పెన్
నరుండొప్పెన్ శౌరిరొప్పెన్ ఖగములవిడుపుం దప్పెనప్పార్థకుప్య
చ్ఛరధారల్ చేరివారింపఁగ వసమరి భాస్వత్తనూజుండు పల్కెన్.
శా॥ అంభోజాప్తతనూజుతోడ ననిసేయం గార్తవీర్యారి దో
స్స్తంభధ్వంసి పురారివైరి రణవాంఛంబట్టి కేల్గట్టి మ
న్కుంభీసంభవు ద్రోలఁబెట్టిన ప్రవీణుండేమొ యన్యుండు త
ద్గంభీరాస్త్ర నిపాత మోర్వఁగలఁడే ధాత్రీబుధగ్రామణీ.

ఉ॥ నీజగవిఁటినేర్పునకు నీభుజశక్తికి నిచ్చమెచ్చితిం
జూజయశీలనానరుఁడు సూతజచెప్పిన వారిలోన నే
రాజనుగాను విప్రుఁడను రానకు రాజనటన్న నగ్రభూ
తేజమజేయమంచు సవిత్ప్రియనందనుఁడేగె వెన్కకున్.

సీ॥ అనిలనందనుఁడు శల్యుని మొగంబై చెట్టుపడవైచి చొరఁబాఱిపట్టుకొనియె
పట్టుపోఁదట్టి యబ్బల్లిదుండల్లటు బిల్లమీఁటినయట్లు భీముఁజిమ్మె
చిమ్మితౌనని భీమసేనుండు దృఢముష్టిఁ దప్పించుకొమ్మని గుప్పెఁబొమ్ము
బొమ్ముగ్రుద్దిన నింత సొమ్మసిల్లక మద్రభూభర్త చనుమఱఁబొడిచియార్చె
పొడుపువిడుపును గెంగేలియడఁపు గెడఁపు
నిడుపు గుఱుచల నడుపురా మడుపులెంచ
జడుపులెంచని తోఁదేటి విడుపుమేటి
మాత్రియన్నయుఁ జెనఁగి రున్నిద్రపటిమ.

క॥ వడముడి శల్యునిఁదొడిఁబడఁ। బుడిసిటిపట్టుగనుబట్టి పుడమివడంకన్
బడవైచిన మెదనొడలన్। గుడిగొను దమ్మతఁడు తుడుచుకొనుచుంజనియెన్.

ఉ॥ భార్గవుఁడుంగిరీటియును భర్గుఁడెకాకల భానుసూనుతో
మార్గణమేయుచోట మతిమానుసులే బలిభీమసేనుఁడున్
దోర్గతశీరుఁడొక్కరుఁడె తూఁటిపెనంగఁగ శల్యుతోడ వీ
రార్గుతి మించిరెవ్వరొకొ యంచు సుయోధనముఖ్యులాడఁగన్.

శా॥ అన్యావాగ్యముతైన కార్యములు చేయఁబూని పాంచాలరా
ట్కన్యారత్నముఁ బత్నిగాఁగొనియె లత్యంబేసి యీభూసురుం
డన్యార్థంబులు మానిపొండనుచుఁ గంసారాతి వారింప రా
జన్యానీకము లంతట న్నిజనివాసక్షోణి చేరెంబడగన్.

క॥ అట్టిహరిపట్టి కోలం। దొట్టున యంత్రంబుపడిన దొరలాత్మధరల్
మెట్టిరి పుణ్యముచెల్లిన। పట్టునను డుఁరాజి పుడమిఁబడిన కడంకన్.

గీ॥ అక్కముక్కర పదిలమోయమ్మకమ్మ। యొ[illegible] గవదకట్టితగిట్టు
బొట్టుజతనంబు ననుజంకఁజెట్టుకొమ్ము। [illegible]యు నడిచిరి చేడెలెల్ల.

మ॥ వనజాక్షీకుచభుర్ష హర్ష రస [illegible]కాం
చన భూమాహృతి గూఢసంచర [illegible] బశ్వాభి
స్వనదన్యోన్య తనూపగూహనవలత్సంస్కారి సమ్మిశ్రమ
జ్జన సమ్మర్దము మర్దళాద్యసిన దాస్పష్టోక్త మిష్టార్థమే.

శా॥ ఈశాపాళి బున నిల్తమింతయన మీరేవైష్ణవుల్ నేఁటికిన్
బాపాపాదులు తత్త్వవాదు లదయుల్ పాపాస్వయంపాకమే
లా పల్లెం గలదన్న మందరుబుధుల్ యజ్వల్ విధూతక్షుధన్
జేసే చేరెద మూఁకంచుఁ బ్రజజాతిన్ విచ్చు మొగ్గైవడిన్.

చ॥ విభవములెల్లఁ జూచితిమి వేడుకదీఱ దిగంతరాగత
ప్రభునికరంబుఁ గాంచితిమి బత్తెము చెల్లెను గుట్టుతోడ నేఁ
డభిమత మాత్మదేశముల కందఱమేగుటయంచు భూసురుల్
రభస లసద్గతిం దమపురంబులు చేరఁగవచ్చిరంతటన్.

ఉ॥ తెచ్చిన చల్దికూళ్ళతిని తిత్తులబియ్యము గార్చి కాసులున్
వెచ్చమొనర్చి వక్కలును వీడెము చేసియుఁ గోకమాసియున్
వెచ్చనినీళ్ళవాసి పోదివేసియు జానపదోచ్చయంబు ను
న్వచ్చిన యుబ్బువోఁ దిరిగివచ్చె హుటాహుటి నూళ్ళు చేరఁగన్.

క॥ అక్షణమునఁ జనిరల ఋభుక్షుతనూభవులు ద్రుపదపుత్రీమణితా
భిక్షాశన దీక్షాదళ। నక్షమ నిజభాగ్యలక్ష్మి నావెనుదగులన్.

శా॥ కావేరీసరిదంతరాళ పులినక్ష్మామధ్య విధ్యంతరా
ధ్యావాసానత కృత్తివాస కృపణార్తత్రాణ లోలానుకం
పావాలా తపసీయచేల రవిచంద్రాబ్జాలయాలంకృతే
క్షావక్షా సరసీరుహాక్ష గజరక్షాదక్ష దీక్షానిధీ.

క॥ ధైవతకులకంఠీరవ। ధైవతగాంధారతాన తతగానకళా
కోవిదవైరించని నా।నావైపంచి ప్రపంచనమితశ్రవణా.

పృథ్వి॥ జటీకృతవిటీపతి స్వమృదు సాదపాదచ్ఛటా
విటీకృతఘటీ కుచద్వితయ గోపకన్యాఘటా
ఖటీకృతఘటీ కవత్పతి విధాతృసంధ్యానటా
నటీకృతపటీరజిన్మధు బిభేదకీర్త్యుద్భటా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వర
సమాగత సరససారస్వతలహరీపరిపాక కాకమాని ప్రబోధబుధకవి సార్వ
భౌమపౌత్ర రామలింగభట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తి ప్రణీ
తంబైన పాంచాలీ పరిణయంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

పాంచాలీపరిణయము.

తృతీయాశ్వాసము.

క॥ శ్రీరమణీ హీరమణీ। ధారమణీయాగ్రనఖర ధరితకపోలా
భూరితర భూరిచేలా। శ్రీరంగవిమానశయన శీతలనయనా.

వ॥ అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె.

మ॥ తులసీమృత్తిలకన్ విశుద్ధదశనన్ దోరంగుళీ కాశికా
స్థలముద్రాంకిత తామ్రముద్రికఁ బ్రభాతస్నాతఁ బశ్చాల్లగ
త్ఫలితశ్యామశిఖన్ బురాతన పరీతక్షౌమ లంబశ్రవ
శ్చలవర్ష్మవ్రతతంతుఁ గుంతిఁ గని వాంఛన్ మ్రొక్కిరంతన్ సుతుల్.

వ॥ మ్రొక్కి యక్క యొక్కభిక్షంబుఁ దెచ్చితిమనఁ దత్క్షణమ దక్షిణదిగ్రక్షతనయాగ్రక్షోణి రాణించు నప్పద్మదళాక్షి మీరేవురు నుపయోగింపుండని పుండ్రేక్షు ధర్మసామ్రాజ్యలక్ష్మి నాఁబశ్చిమక్షితి నీక్షింపఁదగిన యరవిందాక్షిం గటాక్షించి ధర్మభీతయై మాత ధర్మతనూజాతున కిట్లనియె.

శా॥ కంటే కన్యకయా తెఱుంగక యభిక్షంబేవురం బంచుకొం
డంటి న్నాపలుకింత తప్పకు మదీయాజ్ఞన్ విడం జాలరి
ట్లంటేనన్ ధరనవ్వునన్న యమజుం డయ్యర్జునుం జూచి కై
కొంటో ప్పన్ సతిఁ దెచ్చు నీకనుటయున్ గోత్రారిజుం డిట్లనున్.

క॥ కొండికవారికిఁ బెద్ద లుండఁగ సతిఁ బెండ్లియాడు టుచితమె మీరే
కొం డిందఱియనుమతమిది। యొండొకపలుకేల యనుచు నుండెడువేళన్.

ఉ॥ అండజరాజయాన వదనాబ్జముపైఁ గుచకుంభపాళిపైఁ
గండతలంబుపై వెడఁదకన్నులపైఁ గబరీభరంబుపైఁ
బాండుతనూజపంచక మపారకృపారస మానసంబు దృ
క్కాండము వంచెఁ గంజభవు కట్టడ దప్పునె యెట్టివారికిన్.

గీ॥ అటుల చపలాక్షిపై మోహమైన గురికి। నేకమగు తెంచి మనమిందఱిందుముఖి వ
రింత మిది వ్యాసునానతి యింతెయనుచు। నన్నతమ్ములతో నాడునవసరమున.

క॥ ముసలాయుధకరుఁడును మఱి। కిసలాయుధగురుఁడు వచ్చి కృపఁ గనిరి సమి
ద్వ్యసనాభ్యసనారిజన। శ్వసనగ్రసనద్విరసన సమభుజు యమజున్.

గీ॥ కని యెఱింగించుకొని ధర్మతనయునకును। గుంతికిని మ్రొక్కి భీమఫల్గునులఁ గౌఁగి
లించి మాద్రికొమాళ్ళ దీవించియున్న। రామకృష్ణులతో ధర్మరాజు పలికె.

గీ॥ కుశలమా మీకు బాడబగూఢవేష। భాషణాలంకృతుల మమ్ముఁ బాండవేయు
లకట యేరీతిఁ దెలిసితి రన్న నగుచు। ధర్మసూతికి నందనందనుఁడు పలికె.

చ॥ క్షత్రియతేజము ల్తెలియఁజాలరె ధీనిధులైనవారు భూ
మిత్రిదశాకృతుల్ గుణులె మీగుణులేయులె తెల్పఁజాలెడిన్
ధాత్రిఁ బ్రభూమరేఖలు ధనంజయుఁ జూపవె యీధనంజయు
క్షాత్రమె బైలుచేసెననఁగా యమసూనుఁడు హర్షితాత్ముఁడై.

మ॥ కరటింగాంచిన తండ్రివీవ కృపు రక్షారాహితిక్షీణున
క్షురుఁగాఁ బట్టము గట్టినట్టి యజహత్కారుణ్య పాథోధి వీ
వరిపూర్విన్నరణార్థికిచ్చు దొరవీవా నాఁటికిన్ నేఁడు నీ
గరుడస్యందను నందనందను ఘనుం గంటింగదా మాధవా.

క॥ ద్వారకయెక్కడ ద్రుపదుని। యూరెక్కడ యూరిలోన నొకకడఁ గుం
కారాగారంబెక్కడ। యీరరుదెంచుటకు భాగ్యమేమందుహరీ.

సీ॥ కడుఁజిక్కియెక్కఁడెక్కడమొ ఆపెట్టునోయని యక్కడిదెక దాహోళినీకు
పట్టియెవ్వఁడు బంటుఁగట్టి కొట్టించునోయని యక్కడిదెకదా కనికరంబు
రిపుఁడైనను విపత్తులెపు డడ్డపడునొకో యని యక్కడిదెకదా యాదరంబు
తలిదండ్రిప్రాపువో దాసుఁడెంతడలునో యని యక్కడిదెకదా యమితకరుణ
తనులతాయాసమెంచెదొ తనువు దాఁచు
కొనెదొ యీగికిఁగొంకెదొ కొసరనిడెదొ
కొలువుగొలిచిన మది నమ్మికొన్ననిన్నె
యన్యులందలంతురే రక్ష కంబుజాక్ష.

క॥ మాతండ్రిగుణులెఱుంగుదు। మాతల్లి వితండ్రివైన మాధవమాకున్
భ్రాతవు నేతవు హితసం। ధాతవుగద యాదవాభ్యుదయకర హృదయా.

వ॥ అని యని వారితోదితఖనిరైయె కని యాతండు కొనియాడిన.

గీ॥ లక్కయిలుచెంత నొక్కింత మొక్కవోక। పెక్కసప్పుఁ గౌరవులనెల్ల లెక్కగొనక
కన్యఁగై కొంటి రిఁక మేలుగలుగుననుచు। నతనినూరార్చి సబలుఁడై యరిగె శౌరి.

ఉ॥ అంతట నందనుం బిలిచి యాద్రుపదుండు కుమారిఁగొన్నవాఁ
డెంతటివాఁడొ పేరు కులమెయ్యది యోనెలవెద్దియొక్కొ యా
వింతయుఁ గాంచిరమ్మనుచు వెంటనెపంపినఁ గుంభకార గే
హాంతముఁ జేరి వేఁడెలిసి యాతఁడు గ్రమ్మఱి తండ్రికిట్లనున్.

శా॥ వారయ్యెడలుఁ గృష్ణఁగూడి ఘటకృద్వాసాప్తులై యొక్క వృ
ద్ధారత్నంబునకుం బ్రణామమిడి రంజిల్ భూసురశ్రేణికిన్
గౌరాంగుండనుపం జతుర్ద్విజులు భిక్షంబెత్తితే నేడ్గుఁగన్
దారెల్లన్ భుజియించి కూర్కెడచటన్ దర్భాజినశ్రాంతులై.

క॥ గోత్రామరులో క్షత్రియపుత్రులో కావలయు నల్ల భూసురవేషుల్
ధాత్రీశ యితరజాతి చరిత్రులుగా రుక్తిరూపరేఖలు చూడన్.

సీ॥ ఇప్పుడా రాజనారింతమెచ్చని మచ్చెకంటికాబిచ్చాలవంటకంబు
పళ్ళెరంబిడులోనె పాడుపత్యము చేయు కలికికాంచుండటే కడలుకుడుపు
చెంగల్వవిరికయ్య నంగ మొత్తుటకుల్కు బిబ్బోకరాశి కాదబ్బపాన్పు
మణులయొడ్డాణం బమర్చిన బరువెన్ను కన్నెకాయార్చ్వుట కాళ్ళమోపు
బాపురే విధియంచేరుపడని కాపురము విలోకించి పాంచాలి ప్రాపుగాంచి
సంచలించెను మామకస్వాంతవీధి చెలువభాగ్యంబు దేవరచిత్తమధిప.

శా॥ అంచుం బల్కెఁ బురోహితుం బిలిచి జాత్యాకుల్ విచారించి ర
మ్మంచుం బల్కిన ధర్మజుంగని యతం డాశ్చర్యచర్యన్ తనే
యాంచద్రూప మెఱింగివచ్చి ద్రుపదక్ష్మాధ్యక్షుతోఁ జెప్పినన్
జంచద్ఘోట రథంబు తేర్పఱచి ధృష్టద్యుమ్నుఁ దోడ్తెమ్మనన్.

ఉ॥ ఆతఁడు తీవ్రయత్నమున నచ్చటికేగి పరేతరాట్పునా
జాతుఁ గాంచి యానృపుఁడొసంగు సపర్యలకుబ్బి పార్షద
క్ష్మాతలనేత రమ్మనిన చందముఁ జెప్పిన మాతృభామినీ
భ్రాతృవరీతుఁడై నగరిపజ్జకు వచ్చె రథాధిరూఢుఁడై.

మ॥ అలఘుప్రాస శరాసధారుల యుగవ్యాయామ బాహాయుగా
ర్గళులన్ లోహకవాటగాఢతర వక్షఃపీఠులై శాల్య ని
ర్మలరేఖాఘనులన్ ఘనాంగ సుషమా మార్తాండులం బాండవే
యులఁ బాంచాలుఁడు చూచి బాహుజులెయం చూహించె నేతేరఁగన్.

క॥ చనుదెంచి యిటులు కుంతీతనయులు తనయొద్ద రాజతనుజోచిత పీ
ఠిని నిశ్శంకతఁ గూర్చుండినవారికి ద్రుపదుఁడిట్లనియెఁ బ్రియమెసఁగన్.

శా॥ అయ్యా మీరలు బాడబాగ్రణులో బాహాజన్ములో ద్రౌపదిన్
దియ్యంబోడి వరింపఁగా వసుధకే తేఁజూచు నాదిత్యులో
మీయారుం గులగోత్రముల్ తెలియ కీమీనాక్షి నుద్వాహమేఁ
జేయంజాలనటన్నఁ బాండుతనయ జ్యేష్ఠుండు తానిట్లనున్.

ఉ॥ ఇయ్యమకుంతి ధర్మజుఁడనే నితఁడగ్ని సుహృత్తనూభవుం
డియ్యన యింద్రసూనుఁ డలయిద్దఱు మాద్రికొమాళ్ళు మున్నమా
యయ్యను పాండురాజనఁగ నారసినాఁడవె యివ్విమాకతల్
వియ్యములియ్యకోనా పనిలేదొ తలంపుఁడుమాటలేటికిన్.

క॥ అనిపలికినఁ జెవులకు సుధ। గనిచినికిన యట్టులైనఁ గాంపిల్యవిభుం
డనుమోదలహరి విహరిం। చెను హరిహరియనుచు వారిసేమము గనుచున్.

క॥ లక్కయిలుదక్క నొక్కరుఁ। జిక్కక యిక్కుంతితోడఁ జేరితి రెటులీ
దిక్కునకని ధర్మజుచే। నక్కథవిని నిందచేసె నక్కురురాజున్.

క॥ ఈజాడనతఁడు సైరిభ। వాజి వజీరుని తనూజునర్జితతేజున్
బూజించి కొన్నినాళ్ళకు। రాజన్యులు కొలువ ధర్మరాజునకనియెన్.

క॥ ఆఖండలనందనుఁడీ। రేఖాఖనికన్యకాబ్జ రేఖానిటలా
రేఖాశిఖామణికిఁ బతి। యైఖేదంబుడఁచె మోదమలరియెపొగడన్.

పంచచామరము॥ స్వయంవరానులబ్ధలబ్ధవర్ణవర్ణనీయ మ
త్ప్రియాత్మజాత నర్జునుండు పెండ్లియాడువాఁడనన్
వయోధికుండనేను వాయునందనుండటుంటఁగా
నయుక్తమింద్రభూవివాహమంచుధర్మరాజనన్.

గీ॥ అన ద్రుపదుఁడగ్రజులు మీరలైనఁ బెండ్లి
యాడుఁడన నేవురమును గల్యాణమాను
మత్తలోదరి మాతృవాక్యంబు కులగు
రూక్తియును నిట్టిదిదెమాకు నుచితమనిన.

క॥ బహుభార్యలొక్కరునికి। న్సహజంబగుఁ బెక్కుమగలు సతికొక్కతకున్
విహితంబగునా యదియే। మహిలో లేదనుచు ద్రుపదమహీపతి పలికెన్.

గీ॥ పలికి లౌకిక వైదికప్రకట ధర్మ। తత్త్వవిదుఁడవు ధర్మనందనుఁడవీవు
నీనుడువుతప్పదెల్లి యీవేనుఁగుంతి। యును విచారింతమని చింతనున్నతఱిని.

సీ॥ ప్రొద్దునుద్దుకొమార్తె పురిటింటిపసిబిడ్డ భరతాన్వయప్రతిపాదకుండు
పాఁగబ్బపుంబల్కుబడి చిక్కుదీర్పరి గారుడాదిపురాణకవనకర్త
రాచబాపన చివ్వరవ్వముమ్మనుమండు శుకయోగి వరకథాంశుకపయోధి
తొలుకాఁబు మొగులు క్రొందళుకుమేనిమిటారి యతిపిశంగజటాఘటాటునుండు
కేలుకెందమ్మి దండంపుఁగోలవాఁడు
చటులకటిబద్ధపటుకృష్ణచర్మనిర్మ

లాంబర పరాయణుఁడు బాదరాయణుండు
కరుణఁజనుదెంచెఁ బాండవాగ్రజునికడకు.

గీ॥ ఇట్లుచనుదెంచు మునికెదురేగిమ్రొక్కి। ధర్మతనయాదులర్ఘ్యపాద్యంబులిచ్చి
రత్నపీఠిక నిలుపువారలను గుశల। మరసియున్నంత ద్రుపదుఁట్లనియెమునికి.

చ॥ పలుకుశిలాక్షరం బుచితభాషణుఁ డీయమనందనుండు నేఁ
డిలసతి నేవ్వురుం బరిణయించెదమంచువచించె ముజ్జగం
బుల నడవళ్ళెఱుంగుదురు పొ్రిడలు మీరిటువంటివర్తనం
బిలఁ గలదేని తెల్పుఁడన నిట్లను ధర్మజుఁడందఱున్వినన్.

క॥ నగవునకుంగలనైనం। దగులునె మామకరసజ్జఁదప్పంబలుకుల్
తగవిదిమాకేగురకుం। జిగురాకుంబోఁడిఁ బెండ్లిచేయుటయొప్పన్.

క॥ మును గౌతమఋషికన్యక। తనమ తపోగతివరించెఁ దగనేడ్గురన
ట్లనె దాక్షాయణియను ముని। తనుభవతా భార్యయయ్యె దశపురుషులకున్.

క॥ గురువులలో జనయిత్రియె। పరమంబగు గురువు జననిభాషణమె నిజం
బరయ వృథసేయరాదన। ననవరునకు ననియె ద్రుపదనందనుఁడంతన్.

శా॥ సత్యముగాఁగ ధర్మమువిచారముచేయ నశక్యమేరికిన్
నిత్యవిధిజ్ఞుఁడార్యగణనీయుఁడుగానఁ ద్రిలోకవంద్యుఁడీ
సాత్యవతేయుఁడీయన వచస్థితివంక శుభంబటన్ననా
ప్రత్యవతంస మాద్రుపదగాణ్మణికిట్లను నప్పుడొప్పగన్.

ఉ॥ కుంతియు నేలతప్పఁబలుకున్ యమనందనువాక్యమేల యొ
క్కింతయుఁజుల్కనా జగతి నిద్ధతిసిద్ధియుదేవతావరం
బింతెకుమారి నేవురకు నిమ్మిది దైవకృతంబటంచు నే
కాంతగృహంబుచేరి యితిహాసము చెప్పఁదొడంగె నత్తఱిన్.

గీ॥ తొల్లి నాలాయనియనంగ దొరయునింద్ర। సేనసతియస్థిచర్మావశిష్టకష్ట
తనునిఁబతిఁగుష్ఠరోగి మౌద్గల్యువృద్ధుఁ। దగభజించుఁ దదుచ్ఛిష్టమొగిభుజించు.

గీ॥ అంతనొకనాఁడు నిర్మలస్వాంతమౌని। మాళిభుజియింపఁ బాత్రలో వ్రేలుమునిసి
పడినమది నీసడించక కడకుఁదిగిచి। వైచి భుజియించె నప్పతివ్రతలతల్లి.

క॥ భుజియింపఁగఁ గనుఁగొని ముని। నిజభక్తికిమెచ్చి యెద్దినీకిష్టంబో
గజగామినియిచ్చెదఁగో।మ్మన జగమ్మన నుతింపనన్నముద్గిదియపలికెన్.

గీ॥ నాథ నీయందు భోగేచ్ఛ నాకుఁగలదు । హేయరూపాకృతులు మాప కిక్షుచాప
రూపసంపద సొంపుదార్కొనఁగఁ గోర్కి। దీర్పుకందర్పకేళి నీనేర్పుకలిమి.

మ॥ పరమానందకరంబధః కృతపరబ్రహ్మాం బసారీకృతా
జరసమ్రూట్పద మాహృతద్రవిణ చంచల్లాభలోభంబు శం
కరవార్యాన్యము సర్వసమ్మతమనేకప్రాపితానీకమా
సురతంబెవ్వరికెట్టిఁజేయదిదియే సుమ్నిష్టమాత్మేశ్వరా.

క॥ హృదయేశునిండుకౌఁగిట । వదలని మదవతికివయసు వ్రాలనరతిరా
ట్కదనంబులేని ముదితయ। ముదియుటయెంతయ్య సకలమునికులతిలకా.

ఉ॥ గద్దరిచేఁతనేతయిడుగళ్ళ నఖాంకము నాభినామముల్
నిద్దపుమోవికెంపు జిగినిచ్చలపుం గుతికంటు కెంపుసొం
పద్దముచూచి చొక్కు ముకురాననభాగ్యమె భాగ్యముక్కడన్
ముద్దియపాన్పుపై నవలిమోమిడి త్రెళ్ళుటలేటిభాగ్యముల్.

క॥ అనవనిముని నాలాయని। కనువగునని యేనురూపులంది సహస్రాం
శుని తేరుపయింజనిచని। వినువాఁకంగ్రుంకి మేరువిహరణరతుఁడై.

సీ॥ ఒకనాఁడు క్రీడించునొకనేడుదితచారుతరసుమేరునమేరు తరుతటముల
నొకప్రొద్దురతిసల్పు సకలద్రుమచ్ఛాయ మలయాద్రి మలయాద్రి మహితగుహల
నొకవేళవిహరించు సితతాలయోత్తాల హిమశైల సుమసాలసముదయముల
నొకపూఁట సుఖియించు శుకఘోటబలచూతకులపీత కలధౌత కుధరతటుల
చటులతర గంధమందరాచల పటీర।
కుటజ విటపిచ్ఛటాకుంజ కుటిలనిటల
జటిలనిటలాంఋకుఁడు నటత్కుటిల చికుర
ముకురముఖిఁగామ సంగ్రామమునఁ గరంచె.

గీ॥ గహనబహుమహీధర గుహాకటకకటతటుల। నిటులమౌద్గల్యమౌని యయ్యింద్రసేనఁ
గూడికొని పెక్కువేలేండ్లు క్రీడసలిపి। యంతసంతుష్టుఁడగుచు బ్రహ్మత్వమొందె.

క॥ పతియేగినతతి గ్రాఁగిన। సతిరేఁగినవలపుతోడ జాటినప్రీడన్
బతియోగము రతిభోగము। హితరాగములేనిదాని కిట్లనిపగచున్.

శా॥ మౌద్గల్యానత వాలఖిల్యనుత నైర్మల్యా యహల్యాధరాం।
చద్గల్యాకృతి దానదక్షతరవాక్సత్యాంఘ్రిసేవారతా
త్వద్గాఢాపఘనోపగూహన కళాదర్పానుకూలన్ నిశా
షిద్గాంశూత్కరముద్గర ప్రహరణచ్ఛిన్నాంగఁగావింతురే.

మ॥ పషఁశింబాసిన వానిమోముఁగను నప్పాపాత్ముఁడు న్వేసవిన్
మిడిమధ్యాహ్నము పైనమైకదలువానిన్విన్నమంమండౌక

ప్పుడు రామస్మరణంబు చేయనియసభ్యుండున్నచో నున్న య
జ్జడుఁడుఁ గన్పడఁడాత్మదృష్టికనవా సన్మాని సంక్రందనా.

చ॥ చందురుఁడంత నీమొగము చందమువాఁడని లోకులాడుటల్
వింటనుగాని చూచుటయు లేదెటువంటిదొ యాస మాని సం
క్రందన డెందమాపక మొకంబొకయించుకయెత్తి నేఁడురా
కేందునిఁ జూడఁగావలసె నెట్టిని కన్గొననున్న దాననో.

ఉ॥ వింతకవుంగిలింతల నవీన గళధ్వని యెచ్చరింతలన్
దంతనఖక్షతంబుల నితాంత కచాకచి పైరుచిన్ శచీ
కాంతవనీనిశాంత శశికాంత శిలాతల కంతుకేళిగి
ల్గింతలు గొల్పునాఁటితగులే మనసయ్యెడు నేమిసేయుదున్.

క॥ ఉపవనిమునివై శమివై। తపసివినై యునికిఁగనితొ తాపసలోక
ద్వీపమాయని కృపమాయని। జపిరాయని వెదకి మదనశరబాధితనై.

ఉ॥ ఇంచుకతీపువింటికుదయించఁగఁజేసి గుణంబుచేతఁ బా
టించిలకోరి వాసనగడించి పటానికి ఠెక్కచాలు గ
ల్గించితినం చయోసుదతికిన్ మదిలేని భయవ్యథలల్ సమ
ర్పించెదు కన్నవారలకు రెండుదలంతురె భావసంభవా.

ఉ॥ కేవలనిష్ఠురప్రథన కేళిమెయింబురుషాగ్రగణ్యులం
గావక నొంపఁగావలయుఁగాక యకారణవైర మజ్జరే
ఖావరకంఠులన్ దలిరుఁగత్తులఁ గుత్తుకఁగోసి నెత్తురుల్
ద్రావెదువాఁడవీవు నాకరట్టడిబంటువె సూనసాయకా.

క॥ గాంగేయాంగులవిలువీఁ। కంగొని తెరవాటు గొట్టఁగాఁ గఁద నేఁడో
యంగభవభువనమున నొక। భంగిఁ దొరవైతివీవు ప్రద్యుమ్నుఁడవై.

క॥ ఉడుపతి హిమఘృణిచేబలెఁ। దడిప్రాఁతన్ గొంతుగోయ తగవెఱిఁగితివో
కడుమెత్తని తలిరాకులఁ। బడఁతులమెడగోసెదీవు బాపురె మదనా.

క॥ రూపైతివెటులనోయి ని। శాపతి దోషాకరుఁడవు జైవాతృకతన్
బాపించరాయువను నా। లాపమ్ములు నిజములయ్యె లలనామణికిన్.

క॥ సోముఁడనంధకవైరి న।హా మృగలాంఛనుఁడననియు నంభోజముఖీ
స్తోమము పైలయకాలో। ద్దామతఁగనిపించెదీవు ధవళమయూఖా.

గీ॥ విషముగ్రక్కంగఁ జూచెదవేసిశిఖి। నీభుజంగుండనంచునో నీరజారి
యైనహరివాదుగాక నీయాటలీడ। నగునె యండజరాజ యానాంగణమున.

క॥ లేటిం దాఁచుకొనవా మున్నీట న్నడయాడలేదా నిను ద్విజరాజం
చేటికిఁ బలుకఁగ నోకా! ఖేటక పాటవ కిరాటకేసరివి శశీ.

శా॥ సాయంసంధ్యకు రావొకప్పుడది నష్టంబైన మధ్యాహ్న సం
ధ్యాయోగం బొకయింతలేదెకద ప్రాతస్సంధ్యకుఁ సింధువుఁ
డాయంబోయి మునింగి బైటఁ గనుపట్టంగాన మేమీ తమీ
శాయూప న్నియమంబులేమ ద్విజరాజత్వంబు నీకర్హమే.

సీ॥ కామికళ్యాణహరుఁడు చక్రద్విజాప! హరుఁడు గురుతల్పగుఁడు సురాహారకర్త
నుధుహితానుగుఁడని నిన్ను మనుజు లాడి!కొనరె పంచమహాపాతకుఁడవు చంద్ర.

శా॥ గాటంపుం జనుదోయి నాభికుహరీక్రమోరువుల్ నీకయో
పాటీరాగమొ పంకజాకరమొ రంభాకేళి కాంతారమో
తాటంకి న్యభిరామ గాత్రములపై ధాటీసమాటీకముల్
పాటింపందగవానె మందపవనా పాటల్యాటుజ్జీవనా.

ఉత్సాహ॥ కోకనద మృగీలలామ కోటికాసమీరమా
తేకు మడఁచనిమ్ము కలువతేనిబాసమీరమా
నీకుఁ గొమ్మయంగమింతె నిత్యవాస మీరమా
మాకు విన్నవించనేల మలయగిరి సమీరమా.

గీ॥ అనుచు రతిభోగములఁ దృప్తిగనక తన శరీరమంతట రోసి పరిత్యజించి
కాశిరాజను ఋషికిఁ జక్కఁగ జనించి! పెక్కువర్షంబు లయ్యెంటఁ బెరుగుచుండి.

ఉ॥ చక్కఁదనంబురోసి వనిచక్కటికిం జని కంజపత్ర యా
రిక్కలరాయనిం దలధరించిన వేల్పుగుఱించి నిష్ఠ పెం
పెక్కఁ దపంబుచేయ యమహేతి మహాప్త సురేశ్వరాశ్వినుల్
చొక్కి నిజాంశజప్రమద సుమ్మనిరంత భవాంతరాప్తికిఁ.

మ॥ ఒకకాలంబు జలానిలాశనముచే నొండొక్క కాలంబు దా
నొక పాదాంబురుహంబు నిల్కడలతో నొక్కొక్క కాలంబు పం
చకృశాన్వంతర భాగసంస్థితులతోఁ జంద్రాననామాళి నూ
త్తిక మత్యుగ్ర తపంబుచేసె జనతాకీర్తుల్ ప్రవర్తిల్లఁగఁ.

సీ॥ రేరాచగేదంగి రేకుక్రొవ్విదతోడ పట్టుకన్ జేగురు బొట్టుతోడ
రవణంపుకెమ్ము ముత్తెపుకంటుసరితోడ మెడకప్పుకస్తూరి బెడఁగుతోడ
తియ్యవిల్ దోర బూది తెలిగందపొడితోడ గాడ్పుఁదిండి పసిండికడెముతోడ
పులితోలు చిఱుతపప్పళి పచ్చడముతోడ మొనపుక్కడొకాలి మువ్వతోడ

కక్షపాలికతోడ మహోత్కకోరు । రూక్షతాదీక్షతోడఁ బద్మాక్షితోడ
వీక్షణీయుఁడగుచు నిటలాక్షుఁడబల । కక్షయక్షమకపుడు ప్రత్యక్షమయ్యె.

క॥ ఇటులు ప్రసన్నుండై ధూ।ర్జటి వేఁడుము వరమటన్న సతిపతిదానం
బిటు ఘటియింపు మటంచుం । బటువాచాప్రౌఢి నేనుమాఱులు పలికెన్.

క॥ పలికిన కలికిం గనుఁగొని । యళికాంబకుఁ డిట్టులనియె నైదుగురం భ
ర్తల వరియించెదు నిజ మో।జలజాక్షీ యింక నొక్క జన్మమునందున్.

వ॥ అనిన విని వినతయై వనిత యవనీతలంబున నొక్క సతికిఁ బెక్కండ్రు మగలగుట యనుచితం బగుం గావున నే నొల్లనన నల్లన గిరిజావల్లభుం డిట్లనియె నావచనంబున నేవురు పురుషులందు ధర్మ మెడయకుండునట్లుగా వరంబిచ్చితి మెచ్చితినన్న సన్నుతాంగి యంగీకరించి యేవుర వరులందుఁ బ్రత్యేక రత్యనుభవంబును గౌమార విభవంబును బతిశుశ్రూషా మనీషా విశేష కామభోగేచ్ఛా సౌభాగ్య భాగ్యంబును బ్రసాదింప వలయుననఁ దానికోరినవరంబిచ్చి గంగాతరంగిణీ తీరంబుననున్న యాఖండలు నాయండకుం దోడ్కొనిరమ్మనిన నక్కోమలి యట్ల కాకయని కోకిలవాణి పినాకపాణికిం బ్రణమిల్లి యాక్షణంబ చని సహస్రాక్షుం గంగాక్షోణిం బరీక్షించుచుండె నట దండధరుం డనిమిషారణ్యంబున సత్త్రయాగంబు గావించుటం జేసి మానవులు సుఖజీవులైన మహిమకు సహింపక శతముఖముఖ సంఘంబు చతుర్ముఖ సమ్ముఖంబునకుం జని దేవామర్త్యు లమర్త్యులయిన మాకును వారికి నంతరం బెద్ది యని తహతహపడిన దేవతలకుఁ బితామహుం డిట్లనియె జముని తేజంబును మీ తేజంబునుం జేరి యేవురు రాజులై జనించి వారయ్యంతకుచేతకు హేతువగుదురనినఁ బురుహూత సహితంబుగా బృందారకబృందంబు మందాకినీతీరంబు చేరునప్పుడు తత్తటినీమధ్యంబున నొక్క యణుమధ్యామణి మనస్తాపంబు నిలుపోప కయ్యావసరంబున.

మ॥ కుధరానర్గళ వృష్టిపోలె వలిచన్నుబ్బన్ దృగంబుల్ వడన్
విధుబింబానన యేడ్చెఁ దత్తటవనీ వేల్లత్పయోజోల్లల
న్మధుపాన ప్రథమాన షట్చరణ నానారుఝంక్రియా హంక్రియా
మధురేస్వాస గుణాంకగీతలహరీ మంద్రశ్రుతిప్రౌఢిమన్.

క॥ అన్నీలవేణి యేడ్చినఁ । గన్నీళ్ళన్నియును గనకకమలములయ్యెన్
గన్నులు తామరలుంబలె । నున్నవనం గూడుపెట్టు లున్నయ్యలకున్.

క॥ అచ్చెలికన్నీళ్ళ సువ।ర్ణోచ్చ సరోజోచ్చయంబు లుదయించుటకున్
విచ్చలవిడి నచ్చెరుపడి । యచ్చేడియఁగని వియచ్చరాధిపుఁ డనియెన్.

తృతీయాశ్వాసము.

క॥ బాలా యేలాయేడ్చెద। వీలాగున వచ్చు క్షేమి యెవ్వతె వనది
క్కాలక నాతెఱఁ గెఱుఁగఁ।జాలిన నావెంట నింతఁజను దెమ్మనియెన్.

వ॥ ఇట్లురమ్మన నమ్మఘవుండు మగువ పిఱుందన చనిచని.

ఉ॥ మందఱఁగాంచె దిగ్గమణముఖ్యుఁడు వారణవేషభూషణున్
మందరకంధరా కనకమందిర మధ్యవితర్ద్య మంద పౌ
రందర నీలకందర ధురంధర సింధురవైరి పీఠ వా
సేందుకళాకలాపు హృదయేశ్వరితోడను నెత్తమాడఁగన్.

క॥ కాంచివరుణుండు కాఁగఁద।లంచిపలికె వజ్రి నాబలంబెఱిఁగియు నీ
కాంచన పీఠికపై వ।ర్తించి చలించవు నమస్కరించ వయారే.

ఉ॥ కన్నులువేయిచేయిగురుకైదువు వజ్రము రాజ్యమంటిమా
యన్నిటికెక్కుడక్కజపు టూజియుఁ గొండలతోడి దీగియున్
మున్నె సుపర్వశాఖి గజముంజవుదంతి సురల్ భటాలి నా
కన్నఁగలాఁడె యొక్కఁడు మహాత్ముఁ డహంకృతి నీకు నర్హమే.

మ॥ అనినన్ రుద్రుఁడు రౌద్రవీక్షిత సహస్రాక్షున్ స్నరీక్షించి యొ
య్యన నెయ్యంబున నెత్తమాడఁగమదీయ క్రీడవారించె నీ
తనినోయుగ్మలి పట్టితెమ్మనినఁ దత్కన్యా కరస్పర్శనం
బున ధాత్రింబడి చేష్టదక్కినను శంభుం డింద్రుతో నిట్లనున్.

వ॥ ఆఖండలా యఖండ లాఘవాలాపంబులం గోపంబుపుట్టించితి దిట్టవేని గట్టితనం
బేర్పడ నిప్పర్వతశిఖరంబుఁ బెరుకుమన్న మొదటియెఱుకు నానతిం దా నతిత్వరిత
గతి శిఖరంబంటి మార్తాండ చండకిరణంబులు రెండువిధంబులై యుండుటం జేసి
యాత్మసమానుల నలువురంజూచి యేలాకో యిట్లేను నేనువిధంబులయితినం
చు నచ్చెరుపడియున్న వియచ్చరవరులంగాచిపంచముఖుండు మనుజయోనిం బుట్టుం
డనిపంచె వారును వైవస్వతశ్వసనపాకశాసనాశ్వినులు తమకు నాధారవర్తులుగా
ధర్మజ భీమార్జున నకులసహదేవులనఁ బుట్టిరి మఱియుఁ జతుర్ముఖ ప్రార్థితుండైన
యచ్యుతు సితాసిత కచద్వయంబులు బలభద్రకృష్ణులై దేవతాహితార్థంబుద్భవించిరి
వారికి వాసుదేవుండు సహాయుండయ్యె నయ్యింద్రులకు నేకపత్నిగాఁ దపంబాచ
రించి త్రిమూర్తియైన పాంచాలి హోమకుండంబునం బుట్టెనని చెప్పి నమ్మవేని
యిప్పుణ్యుల పూర్వకాయంబులు చూడుమని ముని దివ్యదృష్టియిచ్చి చూపిన రమ
ణీయమణికుండల గండమండల నూళితటఘటిత హాటక మకుటహరిదశ్వ వైశ్వా
నర వర్ణావర్ణనీయదేహుల నాజానుబాహుల ధీరుల నేవురను వారికిఁదగిన సౌంద

ర్య ధుర్యంబును నపూర్వతపంబు చేసిన యక్కన్య పూర్వదేహంబునుం జూచి యద్భుతం బందియున్న యన్నరపతింగూర్చి యిట్టివిశేషంబులు తొల్లియుం గలవు దైవాపేక్షితం బిది పాండవులకేవురకుం బాణిగ్రహణంబు చేయింపుమని యొడం బఱిచి యుధిష్ఠిరసమీపంబునకు వచ్చి కృష్ణద్వైపాయనుం డిట్లనియె.

క॥ లోకోత్తరదినమిది రజ।నీకాంతుఁడు నేఁడు రోహిణీయుక్తుండై
మీ కనుకూలత నున్నాఁ। డాకన్యకఁ వరుసఁ బెండ్లియాడుఁడు మీరల్.

క॥ అని యానతిచ్చి చనియెక్। మునిమౌళి పృథావధూతనూజ మనోజుల్
పనిఁబూనిరి పాంచాలీ। వనజాయతలోచనా వివాహోత్సుకులై.

శా॥ కావేరీ లహరీపరీత హిమరుక్కాసారవా సాదరా
సావేరీ ముఖరాగ భాగ్యహీణ భూసంగీత భంగీగతా
కావేరిస్మిత పల్లవీసదృశ రంగద్వల్లవీ వల్లభా
భావేరీ భవదాంఘ్రియామయ సమభ్యంచ ద్విపూనాంతరా.

క॥ సప్తీకృత పత్రీశ్వర। సుప్తీకృత జలధిదర్శ శోధకశయ్యా
సుప్తా సప్తప్రాకా। రాప్తాలయ హస్తకేసల యస్థితమలయా.

భుజంగప్రయాతము॥ తృణావర్తహారీ నదీభూవిహారీ
ఘృణావర్తనాప్తా శమీశానగోప్తా
ఫణానర్తనాల్పా శ్యభామాగ్రతల్పా
ప్రణావర్త దాసాధిపధ్వాంతవాసా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వరసమాగత సరససారస్వతలహరీపరిపాక కాకమాని ప్రబోధబుధకవి సార్వభౌమ పౌత్ర రామలింగ భట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తి ప్రణీతంబైన పాంచాలీపరిణయంబను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

పాంచాలీపరిణయము.

చతుర్థాశ్వాసము.

క॥ శ్రీరంగనిలయపాణి మ।ణీరంగద్వలయ విశిఖనికృతోదన్వ
త్తారంగ విలయగుణ నట।నారంగన్మలయ సహ్యనగజానిలయా.

వ॥ అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుండిట్లనియె.

క॥ ఘనఫణిమణితోరణ ఘృణి। కనకాంబర కాయమానగణచిత్రములన్
మనుపంటి పురముగాదిది। యనిపించినపార్షదాలయము గనిపించెన్.

చ॥ చిగురుల తోరణంబులును జీలుగుబుఱ్ఱ లనంటికంబముల్
పగడపుఁగుచ్చు లద్దములు బంగరుఁబ్రాఁతదుకూలజాలముల్
మొగలివిరుల్ సరుల్ సవరముల్ ధ్వజముల్ గజనిమ్మపండ్లు తి
రుగ నగరీగృహంబు లడరున్ రథముల్ కయిసేయుకైవడిన్.

ఉ॥ మేకులతీరులా కురుఁజు మీఁదులఁ జెక్కిన చెక్కియంబులా
గారుడరత్నతోరణ ధగద్ధగలా తెలిగచ్చుమచ్చులా
చేరిమిటారికత్తియలు పెట్టినముత్తెపుముగ్గుసిగ్గులా
యారతినాఁటిప్రాఁత పనులంగడి ముంగిళులాపురంబునన్.

క॥ పట్టుంజల్లియు సవరము। కట్టాణిమెఱుంగు మౌత్తికపుఁదోరణమె
ప్పట్టునఁ జెలిపుట్టము మే।ల్కట్టాకటిం బట్టణమునఁ గనమెట్టిమెడన్.

క॥ చెంగావి కట్టుగట్టని। ముంగిలి ముత్తెంపు ముగ్గుముంపనికడపల్
బంగరు చిత్తరువెత్తని। యంగణముంగాన మెందు నప్పురమందున్.

సీ॥ గ్రామీణ ఘటమాన కటకాయమానంబు దర్వీముఖాకృతి తక్షవృతము
భిత్తికాలంక్రియా భృత్యభృన్నిశ్శ్రేణి భస్త్రికాజన గళత్పాంసుభరము
నటనూరజిక వధూనటినందదధికారి యార్తనిస్వనమాంసలాజ నిహతి
ఘోషవద్గోధూమ మాషఘరట్టంబు బహులశర్కరతైలపక్వసురభి
ఘస్రఘటికాఘటీతటి ఘటితరజని। లేఖన పురోహితాహ్వాన లీఢగాఢ
ధావనాయాత యాతవదత్పదాతి। పెల్లురొదచెల్లునప్పు డప్పెండ్లియిల్లు.

క॥ అంతటనృపుఁ డంతఃపుర। కాంతలఁ గుంకుమహిమాంబు కస్తూరికలన్
వింతగ నలుంగులిడుఁడని। కుంతీనందనులఁ బెండ్లికొడుకులఁ జేసెన్.

ఉ॥ జోడుగఁగూడి ప్రోడగమి చొక్కపడన్ ధవళంబు భైరవిం

బాడిని బాడిరిద్దఱుజపా కుసుమాధర లాధరాధినా
థోడుకళత్రనేత్ర యుగళోత్పలముల్వికసిల్ల వల్లకీ
గాఢవరాళిపై రి కలకంఠగళోద్య దసర్గళధ్వనిన్.

మ॥ అలరుంబోఁడులుగూడి ధర్మజునకీవజ్జైక్షణాజాణవే
తలయంటం దగుదీవు భీమునితలం దైలంబిడన్నీవు పా
టలగంధీయిటురమ్మ క్రీడిశిరసంటన్ మీరు మాద్రీకుమా
రుల కభ్యంగముసేయుఁడంచు కయినేర్పుల్చూపి రేర్పాటుగన్.

మ॥ అలకల్ విప్పి చిటుక్కునం గొసరుడాయంగుక్కినంతం దలన్
గలయన్నూనియ వెట్టుటల్ వలయ నిక్వాణంబు రానంటుటల్
సొలయన్ దువ్వుటలుండఁగా నడుమనాసుభ్రూకర స్పర్శమే
కళయంచెండలయంటుటింతయు నెఱుంగంజాల రప్పాండవుల్.

చ॥ అటకలివెట్టి నొక్క కుటిలాలక నీలకచావతంసకం
బటకలితాంబువుల్ మణిమయంబగుతంబుగ వంచెనొర్తు దు
ప్పటమొక హాటకాంగి నునువాటపుఁ జెన్నెసలంటఁజుట్టె నం
తటఁ దడియొత్తె నొర్తు వనితామణియున్ శిఖపైచెపైఖరిన్.

క॥ వడివేఱువేఱ శిరసులు। గడిగి బెడంగయిరికుంతిక్రాంచిన కొడుకుల్
వెడవింటి జోమమెరవడిఁ। గడిగిన నారాచపంచకంబోయనఁగన్.

సీ॥ అరచుట్టు పైఁగట్టు నపరంజిరెట్టొంపు నునుకట్టుఁగనివెన్నుఁడనుకరింప
తీరైన నెలవంకతిరుమణి హిమఘృణిచూచి యమ్మక్కని చొక్కిపడఁగ
సిగమిఁది విరవాది చేర్చుక్కపసగాంచి మరివసంతుఁడు కొంతమఱలుకొనఁగ
సొమ్ముల యమరికల్ సారివీక్షించి కలవానిసుతుఁడింత కన్నుద్రేయ
పాంచజన్య భుజపాణి పంచకంబు। త్యాగలేఖద్రుపంచకంబసమబాణ
బాణపంచక మున్నిద్ర భద్రవేది। పంచకరుదెంచెఁ బాండవపంచకంబు.

వ॥ ఆసమయంబున.

చ॥ నిటలతటిన్ శుభాక్షతలు నిల్పుచుదీవనలిచ్చి యిమ్మహా
కుటిలకచాశిరోమణికిఁ గొమ్మలు సంపెఁగ నూనెయంటరే
యటకలిపెట్టరే జలకమార్చి వడిం దడియొత్తి చిక్కుదీ
ర్చుటలుఁ బసిండికుంచె నెరిసోగలుగన్పడ దిద్దరే నెరుల్.

ఉ॥ పాటలుపాడుచున్ గొనబు పాపటఁ దీరిచి కొప్పమర్చరే
పాటలగంధికిన్ నిటలపట్టికఁ గస్తురిబొట్టుఁబెట్టరే

కాటుకదీర్పరే యెరకగన్నుడఁ జెంధురుకావిగట్టరే
గాటపు గబ్బిగుబ్బ చనుకట్టులఁ జేర్పరె హారవల్లరుల్.

సీ॥ బాగాయెఁగా కెంపు పాపటబొట్టుతోఁ గొనబుము త్తైపుఁగుచ్చు వనితనాసల
చెలువాయెఁగా జంట చెంగావిరవికతో సరులిచ్చు మకరికా స్తనభరంబు
రంగాయెఁగా రత్నగళసతోఁ గావి చొక్కపుపావడముకూల కటితటంబు
నలువాయెఁగా రణన్మణినూపురములతో నపరంజి మట్టెలా త్మాంఘ్రియుగళి
యమ్మ యిమ్ముద్దుగుమ్మకేసొమ్మికింత। నెమ్మియి నలంకరింపనీనిలువు నూఱు
బంగినటువలెనున్నదీ పాండుసూను। పంచకము భాగ్యశాలార పడఁతులార.

మ॥ అను చో వృద్ధపురోహితుం డొకఁడు డాయంబోయి మీపాటలం
దినెగుల్ దువ్వుచుఁ గొప్పుఁ బెట్టుచుఁ దుదిన్నిందించునీయంచు ము
ట్టనిసింగారము లేఁది లగ్నమిదిగో డాసెన్ మహోగ్రుండు రా
జునయో నిన్ను నెఱుంగరా కదలుఁడంచుం బండ్లుగీటెన్ వడిన్.

చ॥ బిసరుహ లోచనామణిని బెండిలితిన్నియఁ జేర్పనప్పటిన్
ముసుఁ గొనరించుఁడీ నాసలిముంజెఱఁ గించుకవంచిపట్టుఁడీ
బిసబిసఁబోక యొయ్యనడపింపుఁడయంగు మెఱుంగుమెట్టికల్
మసలిక నెక్కుఁ డెచ్చరిక మచ్చికనిల్పుఁడు భద్రపీఠికన్.

గీ॥ వెలఁది కదలారతికి నెంతవేగిరంబు। క్రొత్తము త్తెంబుల నివాళి యెత్తరాదె
గౌరికల్యాణమునకేమి కంతుఁ గన్న। తల్లి ధవళంబు పాడరా చాలతాంగి.

గీ॥ వెలఁదిపీడెంబు పసవెట్టవేళ లేదె। ధవళమనుమన్న వదనాబ్జ ధవళమునను
నీవునీవంచు మొగమొగంబెలచూడ। సిగ్గుపడనేల మగవారి చెంతననుచు.

శా॥ నీకేవచ్చు సువాలయుంధవళ మింతీయల్లొనేరేళ్ళు గా
రీకల్యాణములంచు నింటికడ నేనీతిన్ విజృంభింతువే
వాకీవిచ్చుటనంచు నిద్దఱుసతుల్ వాక్యోపవాక్యంబులన్
గాకై ముందలపట్లకుం దొడఁగిరా కల్యాణవేదిస్థలిన్.

ఉ॥ అర్ఘ్యషలోచనల్ పలుకునప్పుడు విప్రులుహోమవేళ మీ
రొర్ఘ్యబరండు తెండు సమిధోత్కరమీయవధాని బ్రహ్మయీ
యర్ఘ్యములోన యాపనసయన్న వశిష్ఠులుమీరు శ్రౌతమం
దర్ఘ్యరేయంచుఁ బంచుకొనిరందఱు వేల్చుచు ద్రవ్యదక్షిణల్.

క॥ మిహిరాసిత గురుబుధకవి। మహికాంశుక రాహుకేతు మహిసుతులనుచున్
గ్రహియించెన్ ధనము నవ। గ్రహనెపమున విప్రరాజిరాజులచేతన్.

ఉ॥ మంగళసూత్రమంగ గరిమంగళలంగను సర్వమంగళా
పాంగ నటద్ఘృణాఖనికి నంగనకుఁ గళసీమఁగట్టెరా
ట్పుంగవచక్రవర్తి విధుపూర్ణముఖీకుచకుంభ పాతశా
తాంగ భవాసిభాసి నఖరాంకురముల్ గిలిగింతగొల్పఁగన్.
మ॥ కులుకుందోరపు గబ్బిగుబ్బ చనుముక్కుల్ నిక్కి చొక్కం పురం
చులి నొక్కింతవకావకల్ గొలుప మించుల్ గ్రమ్మ దోర్మూల ని
ర్మలశోభల్ భుజభూషలం జికిలిదోమం బొల్చినమత్పాణిం జలిం
దలఁబ్రాల్ వోసెఁ దలోదగీమణి పృథాతామ్రాధరాసూతికిన్.
గీ॥ ధన్యకన్యక ద్రుపదుండు ధారవోయ। ధర్మతనయునివెనుక నాథామ్యుఁడంత
నింతిఁ బాణిగ్రహణము చేయించెనటుల। కడమ నల్గురిచే యథాక్రమముగాఁగ.
మ॥ ద్విపముల్ నూఱురథంబులట్లు హయముల్ వెయ్యేసి దాసీమణుల్
చపలాక్షుల్ పదివేవురుం గనకచంచన్మంచ కాంచనమ్మణీ
తపనీయాభరణంబు లెన్నియయినన్ ద్రవ్యం బపారంబుగాఁ
గృప నొక్కొక్కరి కగ్నిసాక్షిగ నొసంగెన్ మామ యల్లుండ్రకున్.
మ॥ ఘన పాకాన్నము గన్నవారలకిడన్ గన్నారె రూకన్న నా
కును బోకన్న నొకన్న మున్నిటులు గోకొమ్మన్నచో టున్నదా
మన ప్రాకెన్న చెలంగెఁ గీర్తిలతికల్ పాకారిలోకంబువెం
టనె ప్రాఁకెన్నయ మొప్పనంచు నరులాడం జొచ్చి రిచ్ఛాగతిన్.
గీ॥ నాగవల్లి మించె నానామనీషి పు।న్నాగశేల్లి తేచ్ఛ బాగుదీర్చి
త్యాగమెల్లి యనుచుఁ దక్కువారలాసంగు। నాగవల్లి మాత్ర మేగణింప.
గీ॥ ఏదుఁ బెండ్లి నాఁడహీనకాహళ శంఖ। పటహవాద్యపద్యబాణవిద్య
భోరుకలఁగె భూనభోభాగమారేయి। పట్టపగలు చేసెఁ బంజులెల్ల.
ఉ॥ విందల కెల్ల నేఁడిచట విందనినన్ సచివుల్ పురోహితుల్
గొందఱు బజ్జిపచ్చడులు గూరలు చారులు పిండివంట లె
ల్లం దగఁదెచ్చి రైందవ శిలాకులతుందిల పాకమందిరా
ళింద బహిర్మహీ రచితలేఖ మణీఖచితాగ్రవేదికన్.
క॥ వంటయొకించుక చేయుం।డంటల్వెన్నారొ లేదొ యచటిసువారం
బింటికలకంతు లౌకగడె। యంటనెకాపించి రీశ్వరాయుతమునకున్.
మ॥ పిలువంబోయిన యంగజాలతరువుల్ పీరమ్ములున్ ఔమున్ చె
క్కుల పూఁతల్ గపిపింత మొత్తుబరుసాకుళ్ళాయ లందంపుఁ జే

తులగఁదం బిరచట్టుకుంకుములు కస్తుల్ హత్తి గేహోల్పభో
జులునై యెమ్మెలభోజనంబులకు రాజుల్ వచ్చి రచ్చోటికిన్.

క॥ పింపున కరుదెంచిరి తల। కుంచగ్గు దోవతులు పట్టుకోకలు వెంటం
గొందలుపిల్లలు జతగా। నాందోళికలంబురోహితామాత్యవరుల్.

మ॥ బుమతల్ పెద్దలు వీజనంబులును జెంబుల్ గొప్ప దొప్పాకులున్
నిడియందంబులచొప్పయీనెలాకయింతే ప్రొద్దు పోకుండ నాఁ
గడు వీరల్వలెఁ జెట్టరాదనుటలుం గన్పట్టఁగా నూరగా
మిడిబాపల్చనుదెంచరా ద్రుపదభూమీభర్త యిట్లేరఁగన్.

క॥ తెప్పలుగా దొప్పలుమరి। దొప్పలకుం దగినయాకు తుదినాకులకుం
జెప్పనగు పసిఁడిచెంబులు। నప్పార్థివుఁ డేర్పరించె నయ్యెడనెడకున్.

క॥ కడలేనిపెషలుపెంతే। నిడివియు నగ్రముల తగులు నిగనిగలిగురుం
గడిమి గల యనఁటియాకుల। యెడఁ జూచినఁగడుపునిండదే భోక్తలకున్.

ఉ॥ ఇక్కడఁ గూడ చుండుటలకీరలె పెద్దలు లేచిరంపు మీ
రొక్కరు వంటశాలకఁపు యోగ్యముమీకది తేమకేమి యీ
ముక్కలి పీటమీదియది మూర్ఖుల చోటిటమేలటంచు స
ద్వాక్కుల నక్కులాధికుల వైదికులందగుచోట నుంచినన్.

ఉ॥ వడ్డనఁజూపిరంత చెలువల్ తెలియోగిరమొల్పుపప్పు మెం
డొడ్డిన కూరగాయ ఘృతముక్కెర చక్కెరతేనెలడ్డువా
లిడ్డిన నానవాలు చలియించని తైరులు మోరుమేరుపై
గిడ్డిదలంపిరోయనఁగ గేస్తులకబ్బె సమస్తభాగ్యముల్.

క॥ చేతమెతుకంటు కుండన్। శీతాభోగముల వారిచిన యోగిరమా
రా తుమ్మిపూల తెలుపా। హా తావియయారె వేఁడియని వేఁడిరొగిన్.

క॥ గేస్తులకుఁ బసిఁడిగిన్నెల। కస్తూరియనఁగ వెంత కర్పూరంబే
శస్తమన వాసికెక్కిన। నిస్తులసద్యోఘృతంబు నెలఁతుకవంచెన్.

క॥ ధూర్తులు దిజాన్మరీచము। వార్తకమటంచు మరీచవర్ణన గనుచున్
గీర్తించిరి తొడిమన్ ధి। గ్వార్తాకమ వృంతకమని వంకాయఁదగన్.

గీ॥ ఉప్పుపులుసుఁబట్టి యొక్కింతమిరియంబు। ముట్టితిరుగఁబోఁత చుట్టినట్టి
నేత వేఁచినట్టి నిడుపుఁ గాకరకాయ। వరుసనిడియెనొక్క వంటలక్క.

క॥ ఉడికినపిమ్మట మిరియము। పొడి చెల్లముచల్లియద్దుపొడిరాలిచి నే
తిడినెత్తిఁగ వేఁచినషేఁ। పుడుఁగంద మిళిందవేణి పొంటుగనిడియెన్.

క॥ ఇడఁదగిన పులుసుమిరియము। గుదుఘుంగల వేఁడివేఁడి గుమ్మడితునకల్
చెడిదంష్ట్రరసము గూడఁగఁ బడఁతుక వడ్డించెనొక తె బడలికదీఱన్.

క॥ ముట్టినదెముట్టి చుఱియును। బట్టినదేపట్టి ఘుల్లునడక పడంతుల్
గట్టి మిటాయిలు బంగరు। చట్టులవడ్డించి రెట్టి జగజెట్టులనన్.

ఉ॥ ఎందఱు బోనకత్తెలు మహిందలచూపరు మందయాన లా
యందెల మ్రోఁతలానగవులా పిఱుఁదంటిన కీలుగంటు లా
కుందనపుం దనూలతల క్రొందళుకుం దొలుకారుమించు లా
యిందుకళాకలాపుఁ డొకయింతగనన్వడదాఁకి చొక్కఁడే.

శా॥ వక్కాణింపఁగరాని వీజనసభాస్వత్కాచయంత్రాంబుభృ
ద్దిక్కేలద్ఘట కోటి నింపుమణివేదీ వాలు కావాలతన్
మక్కాచెంబులఁ జల్లఁజేయ వడిగండ్లంబోలు సౌరభ్య స
మ్యక్కద్వీపవతీజలంబు జనమాహాయంచుఁ ద్రావెందమిన్.

గీ॥ ఓర్పుగలవారలామీఁద దర్పితారి। యోర్పుగలవారు రాజకందర్పులార
యోర్పు గావింపరాదె యూ యూర్పులకును। నేర్పుతోనంచుబంతులుతూర్పువట్టి.

సీ॥ అమృతోష్ణపక్వతావ్యక్తంబు భుక్తంబుగ్రామాంతరాపణాగతము ఘృతము
పవమానసఖముఖా పాకంబుశాకంబు లసదామ్లలవణ నీరసము రసము
ప్రోద్ధూత శర్కరారూపంబు పూపంబు విగళితమాధుర్య నగరి సిగరి
యంబుగోధస్య ఖిన్నంబు క్షీరాన్నంబు హతశుచి రుచిపాలు నానవాలు
చారులేకావు బజ్జిపచ్చళ్ళతీరు। పేరుకోకున్న యూ తైరుసీరుమోరు
లెటుల భుజియించెదరటంచుఁగృపదలిర్ప। ద్రుపద నృపదర్పకుండప్పుడుపచరించె.

క॥ బుధులయుదా ద్రుపదాధిప। మధుర శరచ్చంద్రికా సమధిగతదీధి
త్యధరీకృత చణమాహిష। దధికలశోదధికిఁ గలశతనుభవులగుటల్.

క॥ వడపిండెయు మామెనమా। రెడుగాయయు నల్లముక్ మిరియపుగ్గాయల్
కడనుండఁగఁ దొక్కుఁడు మామిడి కాయయునూరుఁబిండ్లు మెచ్చిరలంతుల్.

క॥ అజ్జనములు లవణైలాం। చజ్జృంభము మిళితజంభ సంభిన్నగహ్వ
ర్వజ్జాంభము గుంభిత రం। గజ్జంభము నీరుమజ్జిగం గొనియాడెన్.

క॥ ఉప్పూరఁగాయ వడియం। బప్పడముంబారుఁ గూరలలన్నము ఘృతమున్
బప్పుం బాయసముం బా। లప్పాలున్ దధియుఁ దక్రమానని రథైపుల్.

శా॥ ఓరగ్గొట్టిన యప్పళాలు కడలందొప్పారు సేద్దొప్పలున్
దోరల్ వట్టిన చంద్రఖండములు దొంతుల్గన్న వెన్నప్పముల్

ధారల్గట్టిన ఘట్టతేనె వఱదల్ దార్కొన్న క్షీరాన్నముల్
మేరల్పట్టిన గట్టితైరులివిసుమ్మీ భోక్తృసంత్యక్తముల్.

సీ|| ఒకప్రేలఁజవిచూపి యోరఁద్రోచిన బజ్జి యాఘ్రాణమునఁజేర్చు నామ్రఫలము
లాసనిడ్డనేతనద్దివిప్పిన దొప్పపైచప్పరింతల పనసతొనలు
చక్కెరఁ బొరలించి చాలించు రసదాళ్వ కడఁద్రుంచియుంచిన కమ్మవడయు
మీఁదిమీఁగడమాత్రమే గ్రహించిన దధి యంచిపై విన కలవంటకములు
కొఱకివిడిచిన యూర్గాయకొంతనాల్క। నూపిపడవైచు జున్నులుమూఁతిముట్టి
మీటుపర్ణపుటీతక్రమే ఘటిల్లె। భోజనాంతానమత్కుక్షిభాజనములు.

క|| చేతులకిడు నూతనకల। శీతలకేతక సుగంధిశీతలజలముల్
భూతలమున దొరుకుట యె। ట్లీశీతల సింహాసనస్థహిత సేవనకున్.

క|| పొంకముగ నతఁడు నృపమీ। నాంకులకంకురితఘుమఘుమామోదహిమై
ణాంక మృగీమదపేషిత। కుంకుమ పంకంబు గాజుఁగోరల నొసఁగెన్.

క|| ఆగుణమణి యొక్కనికిడు। బాగాలేచాలు బహుళపరిణయములకున్
బాగైన వలువలొకనివి। భోగింపఁగ సీమ కేఁడ్లుపూఁడ్లకుఁజాలున్.

శా|| గవ్యాపార కృపాకృపాణహత రక్షఃకుక్షిదోరంగ రం
గవ్యాపార పరాపరాశర నిరీక్షాహృష్టభాచక్ర చ
క్రవ్యాఘాతమురామురభ్యమిత రాగస్థాపనాదక్ష ద
క్షవ్యాళక్షతి తార్క్ష్యదేవనుత రక్షాదీక్ష దీక్షానిధీ.

క|| కస్తూరిరాయకౌస్తుభ। వస్తూరీకృత శరీరవైభవభవ భ
వ్యస్తవనభవన నవనీ। తస్తేయవిధేయ సంతతస్మేరముఖా.

ఉత్సాహము|| మిత్రజాంబవద్విదర్భమేదినీశ్వరాది స
త్పుత్రికాభుజాగృహీత భోగ్యనాగవల్లికా
చిత్రవర్ణ తాళవృంత చేలఖండ చామర
ద్విత్ర పంచషాఖ్యముఖ్య వీక్షణీయలక్షణా.

గద్య|| ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వరసమా
గత సరససారస్వతలహరీపరిపాక కాకనూరి ప్రబోధబుధకవి సార్వభౌమ
పౌత్ర రామలింగ భట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తి నామధేయ
ప్రణీతంబైన పాంచాలీపరిణయంబను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

పాంచాలీపరిణయము.

పంచమాశ్వాసము.

క॥ శ్రీరమణీమణిధారీ। ధారీధవసుత రథాంగతటభిన్నారీ
నారిశ్శృంఖలసంగు శ।కరీహిత గాంగలహరి శ్రీరంగహరీ.

వ॥ అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుండిట్లనియె.

గీ॥ ఏగుఁబెండ్లినాఁడె పితబంధుసమ్మతిఁ। బెండ్లికూఁతు మొదటిపెండ్లికొడుకుఁ
గూర్తుఁమంచు ద్రుపద కుంభినీభర్త దం।పతుల కేర్పరించెఁ బడకయిల్లు.

మ॥ తనయత్యంత నిశాంతశేఖరము చెంతం దండ్రిబాల్యంబునన్
దనకర్పించిన దర్పకప్రముఖ చిత్రస్తంభ విభ్రాజి భో
జనశాలాంగణ పాకమజ్జన మహాశయ్యా గుహావ్యూహ నూ
తన కృత్యేతన రాట్సురాతన మణీధామాంతరాళంబునన్.

మ॥ నెలరాటాకుమిటారి చిత్తరువు కన్నెల్ సన్నసున్నంపుఁ ది
న్నెలు జేజే దొరరాతిగోడ కడవన్నెల్వ్రేఁ జెంగావి వ
న్నెలు పూఁగైదువు వన్నెరాయ పనిచిన్నెల్ గచ్చుమేల్మచ్చులన్
శెళకం జాలిన కేళిధామమటఁ జూపెన్ మామ జామాతకున్.

క॥ మంచి ముహూర్తంబిది నన। పాంచాలిందోడితెండు పతి కడకని మ
మ్మంచెన్ ద్రుపదక్షితిపతి। యంచుఁ బురోహితులు దేవికయ్యెడఁ దెలుపన్.

క॥ కొప్పువిరిదండదవిలిన। దుప్పటి వలెవాటుతోడఁ దొయ్యలి కైదం
డొప్పఁ దమతోడ నూఁచుపు। జొప్పలతో నప్పడింతి సొంపుగ వెడలెన్.

గీ॥ సుదతి యొడ్డాణమేదట్టి చుట్టుగాఁగ। రాలయుంగరముల చాలెత్రాపిడుగాఁగ
మంచియరగంధపొడి మేనిమట్టిగాఁగఁ। జత్తజభుజాభుజికి జగజెట్టివోలె.

గీ॥ కట్టుకంబమునకుఁ గరివోలె దాదుల। బలిమి నరుగుదెంచి పడకయింటి
కడపదన్ని యవల నడుగింత యిడదాయె। నాతిమొనకు డాయ భీతిగాదె.

ఉ॥ పట్టుతలాడయున్ హాళఁదిపచ్చనునుం బఱపెంద్ర గోపపుం
బట్టుకురాడముం దొగరుబట్టియుఁ దెల్లనిచల్వయుం బనుల్
వెట్టినకట్టుతో బటువుబిళ్లలు దంతపుఁగోళ్ళ గ్రచ్చు క్రొం
బట్టెలుగన్న యానృపతి మంచముపై సతులుం బరచ్చెలిన్.

క॥ అలకల్గొని భీతిత్రప।ల లఁతికవునుబట్టి సకియలిటునిటు దివియన్
నిలుచుండఁ గూరుచుండం। గలకంఠికిఁ బట్టెనొక్కగడియ కడంకన్.

క. ఓరమ్మో యెుంది చక్కఁగానుండుమన్న । న్రమశిరసొందిచూడ్కి లోనానయంది
సరసఁగూర్చుండి బాగాలొసంగి రెండు । మడుపు లీరాదె భర్తతుండుడుకుదీఱ.

ఉ. వీడియమిచ్చినీవు నొకవీడెము గొమ్మని కాంతుఁడింత ప
య్యాడ గరుక్కనంగొటికి యాకథరంబున నందియిచ్చుచో
వీడకపంట నొక్కి పెదవిన్నునుఁ గెంపొదవింప కయ్యయో
వ్రీడకుఁ బాలువడ్డవెడవిల్తుఁడు శాంతుఁడటే తలోదరీ.

ఉ. నీచలమే ఫలించెఁగద నీవఁట నీరమణుండఁటమ్మ కొ
మ్మాచిరసౌఖ్యముల్ గనుఁడుమక్కువ నొక్కటిమీరు వేఱుమే
మే చెలిపోయివచ్చెదము మీకపుఁగిళ్ళ సుఖించువేళలన్
మాచెలువల్ గదాయనుచు మమ్ముఁదలంపుఁడు దంపతుల్ తుదిన్.

క. గారామునఁ బెరిగిన శృం । గారాంబుధిగాని గడుసుగా దొకనాఁడు
న్నేరుపులగానిఁ బెట్టెను । సూరాసుతచూడ సూన సుకుమారసుమీ.

క. కొమ్మలు లేరా బంగరు । బొమ్మసుమీ రాచయిండ్లఁ బుట్టుదురో యీ
యమ్మబలెఁ గన్యకార । త్నమ్ములు మీపూర్వజన్మతపమెట్టిదియో.

క. మీభాగ్యంబున దొరికెన్ । సౌభాగ్యనిధానమైన జవ్వని పాంచా
లీభామభవజ్జనక । ప్రేమభరణఫలాప్తి కిదియె కారణముసుమీ.

ఉ. ఓయమృతాంశువంశనిధి యున్నసతుల్ వలెఁగా దొకింతయుం
జేయు బెఱుంగదీడిగము చెప్పినపనుల్ గొనుఁడింక నింతమం
కీయమనేర్పు నేరములకెగ్గుగఁ జూడకుఁడంచుఁ జేతిలోఁ
జేయిడి యప్పగించి యలచెల్వలు వెల్వడిరిల్లు బల్విడిన్.

ఉ. పట్టఁగనీదు చన్నుఁగవ పాణితలంబిడ నీదుకొప్పుపై
ముట్టఁగనీదు మేను పలుమోవఁగ నీదధరోష్ఠమాకులం
బుట్టదు చూడ చాడదొక సుద్దియుగుండియ గూడుపట్టి నాఁ
డెట్టుభరించినాఁడొ హృదయేశ్వరుఁ డవ్వలరాహళాహళిన్.

ఉ. పైఁటకులాగులాడి కటిపై ఘటియించిన చేవిదల్పులన్
బాటిలినీవికై పెనఁగి పైఁబడి చేతులతట్టి వేఁతల
న్నీటుగ నాటఁబట్టు బలిమింగనమిం దగదొట్టిజెట్టి పో
రాటములాయె నాయనకొయారి యెడాటములన్ హుటాహుటిన్.

క. అక్కలభాషిణిఁగొమ్మని । వక్కలుచేనిచ్చినపుడ వలచేఁదు వడిన్
ప్రక్కలుగఁగొట్టెబిట్టుగ । నక్కరుసంపనునిడెందమరవిందగదన్.

క. కన్నె కొనగోరఁ జీరిచి । సున్నంబిడి మడిచియిచ్చు చుట్టుల వీడెం
బిన్నిదినంబులకన్నన్ । గొన్నిచవుల్ హెచ్చుచూపెఁ గువలయపతికిన్.

క. చక్కెరయొకపరి నొకతఱి । నుక్కెర యొకసారి తేనె యొకమాటమృతం
బక్కెరవాణి వాతెఱ । నొక్కినతఱిఁ జిక్కెఁబతికి నూఱేసి రుచుల్.

ఉ. సందాకయింతయాని బిగిసందిటగ్రుచ్చి ప్రవీణపాణిచే
నంది ముఖాముఖిన్ సఖిసుధాధరముం గబళించి పీల్చితే
నెందగఁగ్రోలి కెంపునిచి నిద్దపుగంటి రచించి చీ
ల్చెందుదినజ్జునజ్జుగను జేసి నిజేశుఁడవార్యవాంఛికన్.

ఉ. వాచవి చూచిచూచి సతివాతెఱ చన్గవపట్టివట్టియున్
పాచతురత్వమింక వెడమాటగుఁగాక యనంగఁబోక కా
లోచితకార్యమెంతక నవోఢగదా యనఁగూడ కెంతయున్
వాచిన వానిరీతి రతి నాఁడు హళాహళిచేసెవానికన్.

చ. గళరవభేదముల్ గలపి కౌఁగిటిపట్లు బిగింపెనంగుటల్
దెలిపి సునీతకృతి ప్రకృతిదిద్ది కళీపెళులింత నేర్పి ని
స్తులనఖరద్విజక్షతము సొంపెఱఁగించి యపారపున్ రతుల్
పలుమరు శిక్షచెప్పి పతి ప్రౌఢనుజేసె నవోఢనంగనన్,

చ. అలయిక యింతలేక పతినంటి పెనంగెడుచోట జెట్టియై
వెళుకుదలిర్పఁగా నధరబింబము చించెడు బోటఁజిల్కయై
గళరవభేదముల్ దెలుపు గట్టితనంబునఁ బావురంబునై
కళలఁగలంపనేర్చెఁ గలకంఠి రతిప్రకృతి ప్రవీణయై.

ఉ. కమ్మనియూర్పుగాడ్పు చలక్రమకుచమ్ముల పూఁతయూతఁగా
నెమ్మోయి ఘర్మముల్ పొలుప నిద్దపుఁజెక్కులతేట నవ్వులం
సమ్మనజాఱిజాఱు వగసందెడు క్రొవ్వెద క్రొవ్విరుల్ సహా
యమ్ముగ నేదదేర్పఁబతి హాయనియెన్ సతిసల్పఁగా రతిన్.

గీ. నటదురోజంబు నిటల సంఘటితకచము । పర్యటద్వల్లితాటంక పాటవంబు
కటితటీస్రమటత్క్రాంచికాకలాప । మపరిరతమిచ్చెఁగా సౌఖ్యమపరిమితము.

ఉ. చొక్కి ప్రసూనశయ్య రతిసోలియుఁ జాలుఁజుమీయనంగఁబోఁ
డిక్కమలాక్షి నిక్కైరమియించెదనంచుఁ దలంచునాథుఁడా
జక్కవగుబ్బలాడి యరజాఱిన కొప్పుపిసాళిచూపులుం
జక్కెరమోవితోఁ గళలు చల్లెడు మోమెటువంటిదోగదా.

సీ. కసరుచో బలిమికాటనిఁబోవు మోవితో గురుకచాకచి నిగుల్కురులతోడ
కబళించివిడిచిన గళ్లపాలికతోడఁ బెనఁకువవసివాడు తనువుతోడ
చుంబనక్రియమీఁదు చూచుముంగరతోడఁ జేపట్లమీఁజేతి చీరతోడ
రమ్యముష్టాముష్టి రాలుగాజులతోడఁ బైకొన్నరతితొట్రుపాటుతోడ
నింతకటిమోపి కడమకోకెడమచంకఁ । బెట్టిధమ్మిల్లమొకచేతఁబట్టి యొక్క-
కేలఁ గీలించిన పసిండిగిండితోడ । విభునితోఁగూడి పడకయిల్ వెడలె వేఁది.

క. వెడలి సతిరతిఁబెనఁగిన। బడలిక నిట్టూర్పు తొట్రుపాటును జనుగో
రడి మోవికాటుచిమచిమ। జడిచెమట నటింపఁజూపె సౌధానగతుల్.

ఉ. బాణభుజారి భూనటదపారకృపారహితాజిఖిన్నతన్
బ్రాణయొకింతలేక నడతక్కువతోఁ జనుమోఁతతో గళ
ద్వేణిభరంబుతో నపుడు పెన్నెలబైటికివచ్చినన్ జగ
త్ప్రాణను కూర్మికోడలికిఁ బ్రాణముదెచ్చెగతిప్రవీణయై.

ఉ. కూర్చిన మైకదంబములుగొన్నిగరంచితిఁ గాని క్రమ్మఱన్
గూర్పఁగనేరనైతి ననుఁగూడిన గాడ్పుగరంగి వీఁగురా
కూర్చినడెందమున్ దిరుగఁగూర్చఁగదా రతికన్న చింతనా
యేర్చినమిన్నవంటి తరలేక్షణమైచెమటల్ నశించుటల్.

క. ఈపగిదిఁ గడమనల్గురు। ద్రౌపదితోఁ గ్రీడఁగనుచుఁ దమసంకేత
వ్యాపారనైపుణక్రమ। మేపారవశించిరొక్కయేఁడవ్వీటన్.

గీ. తరికి వానలుగురిసె భూతలముపండెఁ। బరచమూజారచోరాగ్ని భయముపఱచె
ధర్మమంతయు నాల్గుపాదముల నడిచె। ధర్మరాణ్ముఖ్యులవ్వీటఁ దనరుకతన.

శా. ఈతీరంతయుఁ జారులెంతయుఁ గరంబేపారఁగాఁ జెప్పినన్
జేతోమోదము దక్క యక్కురుకులశ్రేష్ఠుండు దుర్యోధనుం
డైతేనేమి పృథాతనూభవ వివాహాదుల్ విన స్వచ్ఛనా
జ్ఞాతిశ్ఛేదనలేనకిమ్మనుచుఁ జిన్నంబోయి యున్నంతటన్.

సీ. కౌంతేయులజయించుటెంతనియనెఁ గర్ణుఁడనుచితంబనియాడె నాంబికేయుఁ
డిదియేటిమాటనియెను దుస్ససేనుండు పట్టితెత్తమటంచుఁ బలికె శకుని
యర్ధరాజ్యమొసంగుఁడనియెను విదురుండు కార్యహానినియె గంగాతనూజుఁ
డర్జునుగెల్వరాదనియెఁ ద్రోణాచార్యుఁడుపటు నెఱుఁగుదురనియెఁ గృపుఁడు
ద్రుపదుఁ బరిమార్తమనియెను ద్రోణసుతుఁడు
సౌమ్యుదినఁబ్రాప్తులనఁజొచ్చె సోమదత్తుఁ

డపుడు విదురునిఁబంపి పాండవులనిటకు
సరగఁ బిలిపింపుఁడనిపల్కె సంజయుండు.

క. దుర్యోధనుఁడపుడిట్లను । దుర్యోచనలింతయేల దుష్టాత్మకులన్
గార్యముగాదిటఁజేర్చుట।పర్యాదుల్ సాదులెట్లు మఱిదాయాదుల్.

క. దాయోబోయోయనఁగా । మాయోపాయోద్ధతులు కుమార్గులు హితమే
ధాయుక్తులబలెనుందురు। దాయాదులువేళవచ్చుదాఁక సహిష్ణుల్.

క. కుడిచినయింటికిరెండె । ప్పుడు దలఁతురనంగవలదు భూతలమెఱుఁగున్
గుడినుండియె గుడిత్రాళ్ళ । కుక్కడుగాఁగోయుట సగోత్రగుణములుసుమ్మీ.

క. ఏయెడమదినైరపరికం । బైయుండినఁ గార్యమొప్పదమరించుటకున్
డాయుచు రోయుచుఁజేసిన । నాయంబగుసఖ్యభోజనంబులు ధాత్రిన్.

క. దాయాదులు మాయాసము । దాయాదులువచనమధురతామిష సకలా
దాయాదులు కలహామం । దాయాదులుధరణియెఱుఁగదా యాదుడుకుల్.

గీ. అయిననేమాయె నేమాయనైననేమి । యంతలేదంద్రుగాకొక్కచెంతనంచు
విదురుఁదోడ్కొంచురమ్మన్నవేగనతఁడు।ద్రుపదపురిఁజేరిపాండుపుత్రులనుగాంచి.

మ. ధృతరాష్ట్రుండు సుయోధనుండు మిముఁదోడ్తెమ్మంచు మమ్మంపిరీ
గతిఁ బాంచాలునియింటబాములఁ బడన్ గర్తవ్యమానేఁడు మీ
పితృరాజ్యంబు సగంబునొమ్మని సమర్పించంగ నూహించిరీ
రతివేగంబున రండటంచు విదురుండాడన్ మహోత్సాహులై.

ఉ. పెట్టెలుపెట్టుఁడి కృరటిబృందముమీఁదను బట్టుటెక్కెముల్
గట్టుఁడు యోధయూథముఁకున్ జగముస్తైయిదేర్పరింపుఁ డా
రట్టతురంగ థట్టములరాజులకెల్లను బల్లకట్టుఁ డి
ప్పట్టణమందెరాణువకు బత్తెమువేయుఁ డటంచుఁబల్కుచున్.

ఉ. పైనములైరి పాండునరపాలతనూజులు యజ్ఞసేన భూ
జానియనుజ్ఞ నశ్వములుసాఁగె రథప్రకరంబు వెళ్ళె మ
స్తేనుఁగుతండముల్ గదలె నేగెభటచ్ఛట బోనపుట్టికల్
మైనపుఁజీరపెట్టియలుమంకెనగిత్తలుగాంచె నెన్నడల్.

గీ. పడుచునంపుమన్న పలుకుచేఁజెవిగ్రాఁగె। గుండెపగిలె దిగులునిండెమిగులఁ
గలఁగెడెందమేఱుగాఁబాఱె కన్నీరు । కన్నతల్లినెనరుగాననయ్యొ.

గీ. ఇల్లటంపుమాట కేపాటివాఁడైన । లేఁతరాచబిడ్డలేకపోయె
రాజయోస్వయంవరంబేల చాటించె। వెలఁదిపెండ్లికేమివేగిరంబు.

ఉ. ఎక్కడఁబుట్టె నిక్కలికి యెవ్వరుచన్నిడి రెత్తిపెంచఁగా
నెక్కడమక్కువం బెరిగె యెవ్వరిపాల్ తుదిచేరెఁ జెంతగా
దక్కటదూరదేశమున కంపకమాయని కన్నతండ్రి తా
స్రుక్కెఁదలంచినం గడుపుచుమ్మలుచుట్టెడి నేమిసేయుదున్.

శా. ఆఁడుంగాన్పనుగంటకన్న సతిగోడ్రాలోటయేమేలు నూ
ఓఁడుల్పెంచినఁ గూఁతురేమి సతమాయీవియ్యముల్ కోడలిన్
గాఁడంబల్కినఁ దాఁళగావలనెఁగా కాఁగాని తిట్లాడికల్
నేఁడీతండ్రియుఁ దల్లివంగడముగానీ పంచుకోనాయెఁగా.

సీ. పాంచాలిపాంచాలి పరిణయేచ్ఛలనున్న లంచానఁ దలగడిగించ నెవ్వ
రెవ్వరాఁకొన్నచో నింటియక్కల నెక్కకొలికికిఁ దేఁదాళుకొనెడువారు
తెల్లవాఱకమున్నె పక్కెరంబిడి ముఖప్రక్షాళనాదరసూక్తి సలుపనెవ్వ
రెవ్వరు ప్రాల్మాలిపవ్వళించినలేపి కన్నులుదుడిచి యాఁకటికినరయ
రచ్చసేయంగవచ్చునోయిచ్చవచ్చు। నుత్సవముఁజూడఁగూడునో యొకరికొకటి
యొసఁగఁబోసఁగునో మిసుకరాదో పరులకుఁ।బుట్టినిల్వాలె నత్తయిల్లెట్టులగును.

ఉ. కాంతులు ధర్మరాణ్ముఖులుగా బలుగామిడిగాని యత్తగా
కుంతియు నాఁటినాఁటి కిదిగో పిలిపించెదనంటినా యహో
యింతలనంతలం బరులయిండ్లకన్యలధన్యలన్ జన
న్యంతిక సంచరంతికల నమ్మలఁజూచి భరింపశక్యమే.

వ. అని వితర్కించి యక్కించి దవలగ్నవలోకించి మిగుల వగలఁదగులుట గని
దిగులుపడవలదని వలుదక్రొవ్వెదదువ్వి యవ్వికచనయనచకచకలు చేర్చుచేర్చు
కఁ జక్కంజెక్కి చెక్కిటి కన్నీటిచాలింతికొనగోరఁ బాఱమీటి మీటిది
గాదని తొంటిదిగెంటించి తాఁ బెట్టిన గట్టి ముక్కరపట్టికింబెట్టి కట్టాణి ముత్తి
యంపుఁ గుత్తికంటుచేనంటిచూచి చూచుకంబుల పోఁటునంబాటిల్లు పాటీర
పంక నిచయాంక కుచయాయిశిథిలాంబరంబు సవరగా సవరించి యుదరంబు
నివిరి యరవిరిచఁదంపుటుదిరి యందంపు సంపంగి విరితండంపుదండ సందిదండ
లాకపూఁటనె వదులయ్యెనని త్రిప్పిత్రిప్పి యరసి కరశాఖాంగుళీయక గ్రామ
ణులం బోఁడిమిచేసి పాణితలరేఖ లీక్షించి కన్నుల నొత్తుకొని హత్తుకొని
పొక్కిలి ముద్దుగొని మిక్కిలి సద్దుగనిన సిద్దంపు మొలనూలి చిటుగంటల
చిక్కుదీర్చి చెంగావి చేలనెరుక మీఁగాళ్లంగూర్చి పట్టిమట్టియలు పటికి
నార్చు కోరికలత్తుక చిత్తంబు పెల్లగింపఁ దనూవల్లి కౌఁగిటనల్లియల్లిబిల్లి తన

యామతల్లికిఁ దల్లియిట్లనియె.

మ. ఎదవోఁ జూచెదవో సుదంతి కిఁబోలంతిక్షాంతి యొప్పంచుఁ జె
ప్పదు వే నీ చదువేలయెంచవు చపుల్ పుట్టింప నీపుట్టిని
ల్లి దెరేఁపే పిలిపించెదం జెదరనీకేలమ్మ మేమున్న యీ
పదివేలేండ్లకు నేమిటంగడమయోపర్వంబు బింబాననా.

శా. నీపైంప్రీడయె తండ్రికన్నకటులన్ నీమీఁదిదే దృష్టినా
కాపంచాసులు నీవెసుమ్ము గొలివంకల్ పెంపుడుం జిల్కలున్
నీపల్కుల్ ప్రకటింపఁగా మఱపు గందే మాదృశుల్ రేపె యీ
దీపావళ్యభిధోత్సవంబునకె తోడ్తేఁబంచెదం దొయ్యలీ.

ఉ. చిత్తమెఱింగి భర్తలకు సేవలుసేయుట ధర్మమమ్మ లో
కోత్తర యత్తగారి కెదురుత్తరమెత్తకుమమ్మ యమ్మరో
యొత్తకు వంచినట్టి తలయియ్యమ తొయ్యలులందు నంతయ
త్యుత్తమరాలు మేలనఁగనుండుట భూషణమమ్మ కోమలీ.

క. కలవారిపడుచుననుచున్ । దెలిపెదు సూనడకచేత దీనులఁబతులీ
వులు గొంచెమిడినఁ బదివేల్ । ఫలియించె నటంచుగాని పదరెదు సుమ్మీ.

క. వింటేయనితనయన్ వా । ల్గంటింబంపుటకుఁదల్లి కడు వెలవెలనై
యుంటకు డగ్గుత్తికతోఁ । గంటందడిపెట్టిరింటఁగల కలకంఠుల్.

ఉ. సోదరిమాఱు నీకలతలోదరి నీదరిదాపె యీపెకున్
జూదరిగాదు సాదు ననుఁజూచినయట్లనె చూడుప్రోడ యీ
దాదికొమార్తె యీయమ నదల్పకుమీయని యాడిగానకున్
హైదలిపిండునిచ్చె నటఁబంపుటకున్ జనయిత్రిపుత్రికిన్.

క. ఆవేళఁబురము పాండుమ । హీవల్లభసుతులు వెడలిరేవురు శంఖా
రావములునిగుడ రింఖా । వ్యావల్గద్వాహమోహనారోహణులై.

గీ. అరుగుదెంచిన వృత్తాంత మంబికేయుఁ । డెఱిఁగి దుశ్శాసనాదుల నెదురుపంప
వాహనవ్యూహ సకలసన్నాహమహిమఁ । గరిపురికివచ్చి రక్కుంతికన్నసుతులు.

సీ. హీనవృత్తికిఁజిత్తమింత యొగ్గఁడుగాని సత్యసంధత హరిశ్చంద్రుఁడితఁడు
హాలాహరణహేల నావహిల్లఁడుగాని బాహాపటిమ బలభద్రుఁడితఁడు
మత్తారిహతికి సామగ్రిఁగోరఁడుగాని వింటినేర్పునకు ముక్కంటియితఁడు
బడబోదరంబునఁబడి వెళ్లఁడనికాని వాజినెక్కుటకు రేవంతుఁడితఁడు
పాలుద్రుమ్ముచ్చిలుటకుఁ జాలుపడఁడుగాని । ధేనుసంరక్షణకువాసుదేవుఁడితఁడు

బళిరయని వీధిఁజనుదెంచు పాండవేయ। పంచకముఁగాంచి రవ్వడప్పౌరులెల్ల.

శా. పాంచాలీచలదృక్ప్రభావ భయభ్రాంతిన్ నిలన్ లేక మి
న్నంచుల్ ప్రాఁకెడుచేఁపఁ జాపలతనేయంబాడియేయున్నరుం
డంచుం దక్కినబేడసల్ గవిసెనా నప్పార్థుపైఁ బౌర భా
మాంచచ్చంచలలోచనాంచల నికాయంబంత వ్రాలెన్ వడిన్.

క. అందఱిపైఁజేతెడు పాడ। వందిన తుందిలునమందయాను నభస్స్వ
స్పందన మణిఁగనియందఱి। కిందగుటఁగికాకికన్న గిరిపురివారల్.

క. చక్కనివాఁడఁట తెజీ। నెక్కుటకున్ సవతులేదటే కామినియున్
జొక్కనిదొక్కతె లేదఁట। యక్కరొకనుఁగొంద మాదయాకులునకులున్.

క. మదిరాక్షికి నేగురుమగ। లదిరా మదిరాగమీపెకని వదరెదవే
పదుగురు పదియేగురుగా। రిది యొకయాశ్చర్యచర్యయే కామినికిన్.

మ. పొలఁతాకోవెలకుంట నాపుమొకకొమ్మదిద్దనీప్రొద్దు వ
త్తిలెఁగా రెండవకొమ్ముదిద్దుటకుఁ బ్రొద్దేచాలదొక్కింతవా
డల పిల్లల్ నగికొంచుఁజప్పటలు గొట్టంగట్టుకొంగూడఁగాఁ
దలవీడం బరువెత్త నిత్తెఱవ వింతల్ చూడరాలేవుగా.

చ. పసపులుపూయనిమ్ము తెలిపావడపై నునుఁగావిగట్ట ని
మ్మసమ కటీతటీ పటి సమంచితమేఖలయుంచనిమ్ము నె
న్నొసట లసన్మణీఘృణినూత్నలలంతికవెట్టనిమ్ము వె
క్కసపుఁ బిసాళులిమ్మెటుఁగుఁగమ్మలు చాలవె ముద్దుగుమ్మకున్.

సీ. గౌరాంగికాచంద్రకావిచామనచాయ చామకేచక్కన చవలనయన
గొప్పాపెకాగట్టి కురుమట్టపుమిటారి కేకాకకీల్జడ కిసలయోష్ఠి
యలఁతిచన్నులదానికా హారవల్లరు లున్నతస్తని కెపో సన్నుతాంగి
బక్కామెకాలేఁత పాటీరపుంబూఁతలావైన లలన కెలసదపాంగ
వారికొకపక్షమునఁ గఱివన్నెకోక। కొప్పుగుండులపేరుబాగొప్పరవికె
చెప్పఁజొప్పగునంచుఁగై సేసిడాని। సకులు నకులాదులను జూడ సాగిరచట.

క. చనుదెంచియాంబికేయున। కును గాంధారికిని మ్రొక్కి కుంజరపురిలో
ధనధాన్యవస్తునిస్తుల। ఘనతవసించిరి కుమారకంఠీరవులై.

గీ. సతనయవర్గమున కన్నను ననువుగఁ బాండునందన గ్రామణులన్
ఘనఘృణులన్ దినమణులన్। ధనమణులన్ బెద్దతండ్రి దనిపెన్ మనిపెన్.

హస్తిపురములోన నైదేఁడులున్నంత। నంతకాత్మజునకు నాంబికేయుఁ

డర్ధరాజ్యమిచ్చి యభిషిక్తుఁ గావించె। సకలబంధుసంఘసమ్మతముగ.

క. అభిషిక్తుఁ జేసి యిభపుర। విభుఁడింద్రప్రస్థమనెడునీడిచ్చినఁ బాం
డుభవుండు భీమసేన। ప్రభృతులతో భూమియేలెఁ బ్రాభవలీలన్.

సీ. గంటెడునేలైనఁ బంటకబ్బనిచేను పింపిళ్ళగూయనిగుంపువైరు
సేనపాతరకొల్చు లేనిహాళికనాళి బానెడుపాలీని పాఁడియావు
పాడిచితేనెక్కుడఁ బ్రొద్దాయెననిపెద్ద జేజేయిడని ద్విజరాజరాజి
వింతకు బేరుఁడై విజ్జవీఁగనిబేరి పుట్టుభోగులుగాని భూభుజులును
బన్నిదమునకుఁగాన మెప్పట్టునందు। ధరణితరుణి శిరోమణి దారకరణి
తరణిశరణిభవద్ధామ ధర్మరాట్ప్రసన్నభుజపీఠిఁ గాపురంబున్నకతన.

ఉ. తమ్ముఁడు దోర్బలాఢ్యుఁడఁట తమ్మునితమ్ముఁడు గార్ముకంబుచే
నిమ్మహి వార్తకెక్కెనఁట యిద్దఱు తక్కినతమ్ములాజిలో
దమ్ములు రేఁచుశూరులఁట దుర్మదవైరుల ధర్మకర్మఠుం
డమ్మరొ ధర్మరాజుఁ గొనియాడఁగఁ జెల్లదె యెల్లదేశముల్.

క. ఆపదలుగదలు రాజ్యము। చేపడు జయమబ్బు సిరులు చేరున్ బహుక
న్యాపాణిగ్రహమలవడు। నీపాంచాలీపరిణయమించుకవిన్నన్.

క. అని వైశంపాయనముని। వినిపించినవిని వినీతవిమలాత్ముకుఁడా
జనమేజయ జగతీవిభుఁ। డనురాగ సుధాబ్ధి నోలలాడుచునుండెన్.

మ. భ్రుకుటీమాత్రకుటీ విలంఘన గళద్భ్వాదేవతాదీనతా
ముకుటీరాజతటీ పటిష్ఠరుచినిర్ముక్తాపరాశాతనూ
ప్రకటీభూత కటీరహాటక పటీపర్యంక హస్తాంబుజా
సుకటీరత్నఘటీ కుచామణితటిత్పుక్తాలయప్రాంగణా.

క. శతకరపుష్కరిణీ విక। సితసరసీరుహమరంద సేవాహావా
గతచరితదురిత విరహిత। హితమారుత శీతసురభి మృదుపర్యంకా.

మాలిని. దితిసుతనుతకోటీ దేవపూజార్హపేటీ। కృతనటనవధూటీ కీర్తితాగార
శతమఖముఖజూటీ సంచరత్పాదధాటీ। హతసతదురితాటీకాతి కారుణ్య

గద్య. ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వరసత్వ
సరససారస్వతలహరీపరిపాక కాకమాని ప్రబోధబుధకవి సార్వభౌమ
లింగభట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తినామధేయప్రణీతంబైన
పరిణయంబను మహాప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము
[illegible] ఆంధ్ర ప్రాచీన[illegible]